www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 46 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు మంగళవారం సెప్టెంబర్ 22,2026 పేజీలు:12 వెల.10/-

### అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ



2లో

# రూ.813 కోట్లు వెంటనే రైతులకు చెల్లించాలి

- » నిధుల జాప్యంపై మంత్రి ఉత్తమ్ అసంతృప్తి
- » భూసేకరణ, ఆర్అండ్ఆర్ పరిహారం వేగవంతం చేయాలి
- » కలెక్టర్లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలి
- » నిధులు ఖర్చు చేయకపోతే ప్రభుత్వానికి తిరిగి పంపాలి
- » 2026లో భూసేకరణకు రూ.6 వేల కోట్లు
- » రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి
- » పరిహారం ఆలస్యమైతే నిబంధనల ప్రకారం వడ్డీ
- » పెండ్లిపాక రిజర్వాయర్ భూసేకరణ అత్యవసరంగా పూర్తి చేయాలి
- » ప్రాజెక్టుల భూసేకరణకు నిర్దిష్ట గడువులు పెట్టాలి



2లో..

**హైదరాబాద్:**
భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు ఇప్పటికే విడుదల చేసిన రూ. 813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్‌నాయుడు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ. 3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించగా, ప్రభుత్వం రూ. 2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న రూ. 813 కోట్లలో రూ. 502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ. 311 కోట్లు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు.
ఈ పరిస్థితిపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు విడుదలైన తరువాత అవి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు చేరాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని రైతులతో సంప్రదింపులు జరపడంతోపాటు అవార్డుల ప్రక్రియను పూర్తి చేసి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. "ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సిందే. ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి. అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.
సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ అనుమతులకు సంబంధించిన అవసరాల కోసం 2026లో రూ. 6 వేల కోట్లు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నట్లు తెలిపారు.

**రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి**

భూములు కోల్పోతున్న రైతుల పట్ల అధికారులు న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

# సింగరేణి స్థలాల్లో నివాసితులకు పట్టాలు

- ♦ భట్టి ఆదేశాలతో పట్టాల ప్రక్రియకు శ్రీకారం
- ♦ గోదావరిఖని, మంచిర్యాల, మందమర్రి ప్రాంతాలకు వర్తింపు
- ♦ కొత్తగూడెం, ఇల్లెందు వాసులకూ పట్టాలు
- ♦ స్థిర నివాసం ఉన్నవారికి భూ హక్కులు
- ♦ మిగిలిన స్థలాలపై కమిటీ ఏర్పాటు
- ♦ క్రమబద్ధీకరణ అనంతరం పట్టాల పంపిణీ



2లో..

**మంథని,**
గోదావరిఖని, మంచిర్యాల, మందమర్రి, ఖమ్మం జిల్లా కొత్తగూడెం, ఇల్లెందు ప్రాంతాలకు సంబంధించి సింగరేణి స్థలాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.



## అక్టోబర్ 20 నుంచి అమల్లోకి భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ: గోయల్

**దిల్లీ:**
భారత్– న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) అక్టోబర్ 20 నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఇది ఇరుదేశాల మధ్య పెట్టుబడులు, వ్యాపార సంబంధాలు మెరుగుపడేందుకు దోహదం చేస్తుందన్నారు.

2లో

## ఓటరు జాబితాలో పేరు అంశం.. సోనియా గాంధీకి మళ్లీ చిక్కులు

- ■ 1980లో ఓటరుగా నమోదయ్యారన్న ఆరోపణలు
- ■ పౌరసత్వం కంటే ముందే ఓటరుగా నమోదు?
- ■ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పును పక్కనబెట్టిన ఢిల్లీ కోర్టు
- ■ సోనియా పౌరసత్వ అంశంపై దర్యాప్తునకు మార్గం
- ■ ఉత్తర్వులో పలు లోపాలున్నాయన్న ప్రత్యేక న్యాయమూర్తి
- ■ తదుపరి విచారణ సెప్టెంబర్ 29న



2లో..

ఓటరు జాబితాలో పేరు అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ కి మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ.. గతేడాది కోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. ఆ పిటిషన్‌ను మేజిస్ట్రియల్ కోర్టు తిరస్కరించింది.



## విజయ్‌పై ఎన్నో సందేహాలున్నాయి: ప్రకాశ్ రాజ్

- ■ 120 రోజులకే ప్రభుత్వ పనితీరుపై అంచనా వద్దు
- ■ విజయ్ ప్రభుత్వానికి కనీసం ఏడాది సమయం ఇవ్వాలి
- ■ మొదటి బడ్జెట్ వరకు వేచి చూస్తా
- ■ ఏడాది తర్వాత పనితీరుపై ప్రశ్నిస్తా
- ■ విజయ్ ఓటేసిన వారికే కాదు.. అందరికీ సీఎం
- ■ లండన్ పర్యటనలో అజిత్‌ను కలవడంలో తప్పులేదు

# సిట్టింగ్ విచారణకు సవాల్ విసిరాం

- » సీఎం రేవంత్ ఎందుకు స్పందించలేదు?
- » ఆరోపణలపై సీఎం క్షమాపణ చెప్పాలి
- » సిరిసిల్ల ప్రజలకు రేవంత్ ముఖం ఎలా చూపిస్తారు?
- » కాంగ్రెస్ నేతల డ్రామాలు ఆపాలి
- » అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది
- » రాజన్నను దర్శించుకుని పాప ప్రక్షాళన చేసుకోవాలి: కేటీఆర్



2లో..

తమ ఆస్తులపై చేస్తున్న ఆరోపణలకు సిట్టింగ్ విచారణకు సవాల్ విసిరామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయినప్పటికీ సీఎం రేవంత్ ఇప్పటి వరకూ స్పందించలేదని తెలిపారు.

# జూరాల ఆయకట్టుకు నీళ్లివ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం

- » అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదు?
- » రిజర్వాయర్లు కట్టకపోవడంతో నీటి నిల్వకు ఇబ్బంది
- » కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 43 శాతానికి పెరిగింది
- » నీటి కేటాయింపుల్లో రాజీపడేది లేదు
- » గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు రూ.నిధులు
- » ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీళ్లు వస్తాయని ఆశ
- » వచ్చే సీజన్‌లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు




2లో

**జూరాల:**
జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జూరాల దగ్గర అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాలలో ఆయన ఈమేరకు మాట్లాడారు.

## ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు: పొంగులేటి

- ■ అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు పథకం కొనసాగింపు
- ■ ఖరీదైన ప్రాంతాల్లో ఇందిరమ్మ టవర్లు నిర్మాణం
- ■ వచ్చే నెల రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో పనులు ప్రారంభం
- ■ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇళ్లు
- ■ ఎల్3లో ఉన్నా.. నిర్మాణం మొదలైతే ప్రత్యేక అనుమతి
- ■ బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు నిధులు
- ■ నిర్మాణం ప్రారంభించని అనర్హుల ఇళ్ల మంజూరు రద్దు

**రాయదుర్గం:**
క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులందరికీ ఇల్లు వచ్చేవరకు ఈ పథకం విడతల వారీగా కొనసాగుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



2లో..

## పోటీ పరీక్షల్లో సిలబస్ మార్పు అంశంపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన

**హైదరాబాద్:**
ఉద్యోగ నియామక పోటీ పరీక్షలకు సంబంధించి టీజీపీఎస్సీ కీలక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నిర్వహించే పరీక్షల సిలబస్‌లో మార్పుపై వస్తున్న ఊహాగానాలపై స్పందించింది. తాము ఎలాంటి సిలబస్ కమిటీని ఏర్పాటు చేయలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. సిలబస్ మార్పు ప్రచారంతో ఆందోళన చెందుతున్న అభ్యర్థుల నుంచి వచ్చిన వినతులు, సందేహాలపై స్పందించిన కమిషన్.. పోటీ పరీక్షల సిలబస్‌లో పెద్దగా ఏవైనా మార్పులు ప్రతిపాదిస్తే ఏడాది ముందే తెలియజేస్తామని పేర్కొంది. ఒకవేళ సిలబస్‌లో స్వల్ప మార్పులు ఉన్నా గానీ.. ఆ వివరాలను సంబంధిత నియామక ప్రకటనతో పాటే జారీ చేస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి తెలిపారు.

## జూరాల ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తత.. బీఆర్ఎస్ నేతల అరెస్ట్



మిగతాది 2లో

## స్పీకర్‌ను దూషించిన కేసు.. తాతా మధు, నవీన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్:**
శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దూషించిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వారిని అరెస్టు చేయొద్దంటూ గతంలో నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు.



మిగతాది 2లో

# సీఎం విజయ్‌పై ఎన్నో సందేహాలున్నాయ్..! కానీ,..: ప్రకాశ్ రాజ్

మొదటిపేజీ తరువాయి
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఆ తర్వాత టీవీకే పార్టీపైనా, సీఎం విజయ్‌పైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తాజాగా స్వరం మార్చారు. ప్రభుత్వం ఏర్పాటై 120 రోజులు పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ.. అప్పుడే విజయ్ పనితీరును అంచనా వేయడం పొరపాటు అవుతుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలకు ఆయన్ని జవాబుదారీగా నిలబెట్టేందుకు కనీసం సంవత్సరమైనా సమయమివ్వాలని అన్నారు.
"సీఎం విజయ్, టీవీకేపై పలు సందేహాలున్నాయి. కేవలం టీవీకే పార్టీకి ఓట్లేసిన వారికే విజయ్ సీఎం కాదు.. రాష్ట్ర ప్రజలందరికీ సీఎం. ఆయన పనితీరుపై అప్పుడే ఓ అంచనాకు రావడం సబబు కాదు. కనీసం ఏడాదైనా సమయమివ్వాలి" అని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఆందోళనలు జరుగుతుంటే.. ప్రజలు తమ డిమాండ్లను తెలియజెప్పేందుకే నిరసన చేస్తున్నారని భావించాలి తప్ప.. వాటిని అణిచివేసేందుకు ప్రయత్నించకూడదన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా.. ఇదే వర్తిస్తుందని చెప్పారు.

సచివాలయం పనిచేయడానికే.. సముద్రాన్ని చూస్తూ కూర్చోవడానికి కాదు!
ఇటీవల విజయ్ యూకే పర్యటనకు వెళ్లడం, అక్కడ ప్రముఖ నటుడు అజిత్‌కుమార్‌తో కలిసి కారు రేసింగ్ పోటీలను వీక్షించడంపైనా ప్రకాశ్ రాజ్ స్పందించారు. అందులో తప్పేమీ లేదని, ఆయన ఏ పనిమీద అక్కడి వెళ్లారో దాన్ని నెరవేర్చుకొని వచ్చారా? లేదా? అన్నదే ముఖ్యమని చెప్పారు. విదేశీ పర్యటనకు వెళ్లి రూ.వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చానని విజయ్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. విజయ్‌పై ప్రకాశ్ రాజ్ తీవ్ర స్థాయిలో మండిపడిన సంగతి తెలిసిందే.

# అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ

మొదటిపేజీ తరువాయి
అయోధ్య రామాలయంలో విరాళాల చోరీకి సంబంధించి సిట్ దర్యాప్తులో కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఒకట్రెండు సార్లు కాదు.. ఏకంగా 105 సార్లు విరాళాల చోరీ జరిగినట్లు సిట్ గుర్తించింది. చోరీ దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. చోరీకి పాల్పడిన వారందరినీ గుర్తించినట్లు వివరించింది. అయోధ్య విరాళాల చోరీ కేసుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సిట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. దర్యాప్తులో గుర్తించిన వివరాలను న్యాయస్థానానికి వివరించారు. పూర్తిస్థాయి దర్యాప్తు త్వరలోనే పూర్తవుతుందని, సెప్టెంబర్ 25



లోపు ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు.
విచారణ సందర్భంగా న్యాయస్థానం పలు అంశాలను లేవనెత్తింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎంతమందిని అరెస్టు చేశారు?ఆధారాల సేకరణ ఎంత వరకు వచ్చింది తదితర అంశాలపై తుషార్ మెహతాను ప్రశ్నించింది. ఇప్పటి వరకు సేకరించిన సీసీటీవీ ఫుటేజీలు, ఇతర ఆధారాలను కోర్టుకు సిట్ సమర్పించింది. దర్యాప్తు వివరాలకు సంబంధించిన కాపీలను తమకు కూడా ఇవ్వాలని పిటిషనర్లు కోరగా.. న్యాయస్థానం తిరస్కరించింది. నిధుల చోరీ కేసు వ్యవహారంలో తన డ్రైవర్ అరెస్టు కావడంతో శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి పదవికి చంపత్ రాయ్, మరో సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ట్రస్టులో సీఈవో నేతృత్వంలో పరిపాలనా వ్యవస్థను అమలు చేశారు. మాజీ సైనికాధికారి జితేంద్ర మిశ్రాను సీఈవోగా నియమించారు.

# రూ.813 కోట్లు వెంటనే రైతులకు చెల్లించాలి

మొదటిపేజీ తరువాయి
అవార్డులు జారీ చేసి, చెల్లింపులకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తరువాతే టోకెన్లు సమర్పించాలని స్పష్టం చేశారు."రైతుల భూములను తీసుకునే విషయంలో ప్రభుత్వం అన్యాయం చేయాలని కోరుకోవడం లేదు. చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత ప్రక్రియకు లోబడి సాధ్యమైనంత వరకు మార్కెట్ ధరలకు దగ్గరగా పరిహారం అందించాలి" అని మంత్రి పేర్కొన్నారు.

అవార్డు ప్రకటించిన తరువాత కూడా పరిహారం చెల్లింపులు ఆలస్యమైన కేసుల్లో నిబంధనల ప్రకారం రైతులకు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాల కారణంగా నిలిచిపోయిన భూసేకరణ కేసులన్నింటినీ ప్రత్యేకంగా నమోదు చేసి, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జిల్లాలవారీగా సమస్యలపై సమీక్ష**

నల్గొండ, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, హనుమకొండ తదితర జిల్లాల్లో భూసేకరణకు ఎదురవుతున్న సమస్యలను మంత్రి జిల్లాలవారీగా సమీక్షించారు.నల్గొండ జిల్లాలోని చింతపల్లి రిజర్వాయర్, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయసముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో జాప్యంపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పూర్తయిన తరువాత దాని ప్రయోజనాలు రైతులకు అందాలంటే పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూసేకరణను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. "ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పూర్తయినా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తికాకపోతే పెట్టిన పెట్టుబడికి ఆశించిన ప్రయోజనం దక్కదు" అని మంత్రి హెచ్చరించారు.భూసేకరణ ప్రక్రియలో రెండు, మూడు వారాల సమయాన్ని సాధారణ పరిపాలనా జాప్యంగా భావించవద్దని కలెక్టర్లకు సూచించారు. ప్రతి దశకు నిర్దిష్ట గడువు పెట్టుకొని సాధ్యమైనంత తక్కువ సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనేక సాగునీటి ప్రాజెక్టుల ప్రధాన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, పంపిణీ కాలువలు, అనుసంధాన పనులు, కొద్దిపాటి భూసేకరణ పెండింగ్‌లో ఉండటంతోనే వాటి ఫలాలు రైతులకు అందడం లేదని మంత్రి తెలిపారు. అందువల్ల భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని స్పష్టం చేశారు.

# మళ్లీ తెరపైకి ధర్మస్థల హత్యాచార కేసు

సుమారు 14ఏళ్లుగా మిస్టరీగా ఉన్న 'ధర్మస్థల' అత్యాచారం, హత్య కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కేసులో మళ్లీ దర్యాప్తు చేపట్టాలని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. మూడు నెలల్లో విచారణ పూర్తి చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని పేర్కొంది. 2012 అక్టోబర్ 9న ధర్మస్థలలో 17 ఏళ్ల యువతి అపహరణకు గురై.. మరుసటి రోజు నేత్రావతి నది సమీపంలో శవమై కనిపించించిన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. కేసును తొలుత కర్ణాటక సీఐడీ దర్యాప్తు చేయగా.. అనంతరం సీబీఐ కి అప్పగించారు. ఈ కేసులో సంతోష్‌రావు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. తగిన ఆధారాలు లేకపోవడంతో 2023లో సీబీఐ స్పెషల్ కోర్టు అతడిని నిర్దోషిగా విడుదల చేసింది.బాధితురాలి తల్లి దాఖలు చేసిన పిటిషన్‌పై




సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. గత దర్యాప్తులో కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోలేదని ఆమె ఆరోపించారు. కేసులో సరైన దర్యాప్తు జరగలేదని పేర్కొంటూ మళ్లీ విచారణ జరపాలని కోరారు. ఈ మేరకు పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. కేసును పునర్విచారణ చేపట్టాలని ఆదేశించింది. దీంతో ఈ కేసులో న్యాయం జరుగుతుందా? అసలు నేరానికి పాల్పడింది ఎవరు? అనే ప్రశ్నలకు ఈసారైనా సమాధానాలు లభిస్తాయా అనేది ఆసక్తికరంగా మారింది.

# సింగరేణి స్థలాల్లో నివాసితులకు పట్టాలు

మొదటిపేజీ తరువాయి
ఆదివారం మంథని పట్టణంలోని రావుల చెరువు కట్ట హనుమాన్ ఆలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో భట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారి పట్టాలను క్రమబద్ధీకరించారని గుర్తుచేశారు. ఇంకా మిగిలిన వారి స్థలాలకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసుకొని పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# జురాల ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తత.. బీఆర్ఎస్ నేతల అరెస్ట్

మొదటిపేజీ తరువాయి
జురాల ప్రాజెక్టు వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది. సాగునీటి కోసం బీఆర్ఎస్ నేతలు, రైతులు ఆందోళన చేపట్టారు. ప్రాజెక్టు వద్దకు ర్యాలీగా వెళ్లారు. ఈ నేపథ్యంలో వారిని అడ్డుకోవడానికి పోలీసులు వెళ్లగా వారి వాహనాలను అడ్డగించారు. రోడ్లపై కర్రలు, స్తంభాలను అడ్డంగా నిలిపారు. దీంతో ప్రాజెక్టు వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది.
అయితే నిరసన సందర్భంగా జురాల ప్రాజెక్టు వద్దకు వెళ్లడానికి యత్నించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా ప్రాజెక్టు వద్దకు వెళుతున్న రైతులను అడ్డుకోవడంతో అక్కడే ఉన్న సమాంతర కాలువల్లో దిగి నిరసన తెలిపారు. రైతులు, బీఆర్ఎస్ నేతల ఆందోళనలతో జురాల ప్రాజెక్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.



# ఉద్రిక్తతలు తీవ్రతరం.. జెపొరిజియా లక్ష్యంగా రష్యా దాడులు

రష్యా, ఉక్రెయిన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. కీవ్ సైన్యం ఆదివారం దాదాపు 1000కి పైగా డ్రోన్లలో రష్యాపై దాడి చేసిన నేపథ్యంలో.. రష్యా ప్రతిదాడులకు దిగింది. ఉక్రెయిన్‌లో కీలకమైన జపోరిజియా నగరంపై దాడులు ప్రారంభించింది. నగరంలోని షాపింగ్ మాల్స్, అపార్ట్‌మెంట్లను లక్ష్యంగా చేసుకొని మాస్కో దాడులు చేస్తున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ దాడుల్లో పలువురు గాయపడినట్లు తెలిపారు.

**మాస్కోపైకి ఉక్రెయిన్ డ్రోన్ల దండు**

తాజా దాడులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. రష్యా రిఫైనరీలను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందన్నారు. తమ రిఫైనరీలపై దాడులు చేయడంతో మాస్కో నియంత్రణ కోల్పోయిందని చెప్పారు. పరస్పర దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో యుద్ధ విరమణ దిశగా ప్రయత్నాలు ఫలించే అవకాశాలు కనిపించడం లేదు. న్యూయార్క్‌లో ఈ వారం ఐక్యరాజ్య సమితి వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో.. జెలెన్‌స్కీ సమావేశమయ్యే అవకాశం ఉంది. రష్యాతో ఉద్రిక్తతలు తగ్గించే అంశంపై వారు చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సమావేశానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ హాజరు[…]వడం లేదు.

# సిట్టింగ్ విచారణకు సవాల్ విసిరాం

మొదటిపేజీ తరువాయి
సిరిసిల్ల ప్రజలకు రేవంత్ ముఖం ఏలా చూపిస్తారని తమపై చేసిన ఆరోపణలకు సీఎం క్షమాపణలు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారని దీనికై రాజన్నను దర్శించుకొని పాప ప్రక్షాళన చేసుకోవాలని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు చేస్తున్న డ్రామాలు ఆపాలని వారిని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు.

# ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు: పొంగులేటి

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇల్లు కేటాయింపు పత్రాలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పేదలను పట్టించుకోలేదు. అధికారం పోయాక.. పేదల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు. గత ప్రభుత్వం నగరానికి దూరంగా.. ప్రజలు ఉండలేని చోట ఇళ్లు నిర్మించింది. మేం రద్దీగా ఉండే, చాలా ఖరీదైన ప్రాంతాల్లో టవర్స్ నిర్మించి, ఇళ్లు ఇస్తున్నాం. పేదలయితే చాలు.. ఏ పార్టీ వారు అని చూడకుండా ఇల్లు మంజూరు చేస్తున్నాం. వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం ప్రారంభిస్తాం" అని తెలిపారు.

**ఎల్3 కేటగిరీపై కీలక నిర్ణయం**

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి విచారణలో అనర్హులుగా తేలిన వారిని అధికారులు ఎల్3 కేటగిరీలో పెట్టిన విషయం తెలిసిందే. అయితే.. ఎల్3 కేటగిరీలో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభించినవారికి ప్రత్యేక అనుమతి ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఎల్3లో ఉన్నప్పటికీ.. బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇళ్లు మంజూరై నిర్మాణం ప్రారంభం కాని అనర్హులకు రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఎల్3 కేటగిరీలోని అనర్హులకు రద్దు చేసి అర్హులకు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు.

# అక్టోబర్ 20 నుంచి అమల్లోకి భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ: గోయల్

మొదటిపేజీ తరువాయి
భారత్, న్యూజిలాండ్ మధ్య ఏప్రిల్ 27న ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. భారత్ నుంచి న్యూజిలాండ్‌కు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపైనా ఎలాంటి సుంకం ఉండదు. అంతేకాకుండా రానున్న 15 ఏళ్లలో న్యూజిలాండ్ 20 బిలియన్ యూఎస్ డాలర్ల మేర భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఈ ఒప్పందం మార్గం సుగమం చేస్తుందని గోయల్ తెలిపారు.
"న్యూజిలాండ్‌తో మరింత బలమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పేందుకు భారత్ నిబద్ధతతో వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే అక్టోబర్ 20న దసరా సందర్భంగా భారత్– న్యూజిలాండ్ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం ప్రారంభం కాబోతోంది" అని గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం భారత్‌లోని వ్యవసాయ ఉత్పాదకతపైనా ప్రభావం చూపిస్తుందని, న్యూజిలాండ్ సాంకేతికత భారతదేశపు అవసరాలను, పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఓటరు జాబితాలో పేరు అంశం.. సోనియా గాంధీకి మళ్లీ చిక్కులు

మొదటిపేజీ తరువాయి
ఆ ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌పై తాజాగా దర్యాప్తు చేపట్టిన దిల్లీ న్యాయస్థానం.. ఆ తీర్పును పక్కనబెట్టింది. దీంతో సోనియా పౌరసత్వ అంశంపై దర్యాప్తునకు మార్గం సుగమం అయ్యింది.
మేజిస్ట్రేట్ కోర్టు ఉత్తర్వులు సరైన వివరణ లేనివని పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే వాటిని కొట్టివేశారు. చట్టపరమైన నియమాలు పాటించకపోవడం, సంబంధిత అధికారి వాదనలను వినకపోవడం వంటి అనేక లోపాలు ఈ ఉత్తర్వులో ఉన్నట్లు గుర్తించామన్నారు.తదుపరి విచారణను సెప్టెంబర్ 29కి వాయిదా వేశారు.
1983లో సోనియాగాంధీకి భారత పౌరసత్వం వచ్చింది. అయితే 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గతేడాది ఆగస్టులో భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అందులో గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. పౌరసత్వం లేని సోనియా పేరును ఓటరు జాబితాలో చేర్చి అప్పటి కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని ఆరోపించారు.

# స్పీకర్‌ను దూషించిన కేసు.. తాతా మధు, నవీన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి
నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పీపీ నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను తాతా మధు, నవీన్‌రెడ్డి అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులపైనా దాడి చేశారని చెప్పారు. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డికి ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

# జూరాల ఆయకట్టుకు నీళ్లివ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం

మొదటిపేజీ తరువాయి
వరద లేని పరిస్థితుల్లో గేట్లు ఎత్తితే తాగునీటికి ఇబ్బంది కాదా? అని ప్రశ్నించారు."కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను తీసుకొస్తామని చెప్పారు. జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారు. పాలమూరుపై అంత ప్రేమ ఉంటే రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదు? కేసీఆర్ రిజర్వాయర్లు కట్టకపోవడం వల్లే నీళ్లను నిల్వ చేసుకోలేకపోతున్నాం. పాలమూరు జిల్లాను ఎండబెట్టే ప్రయత్నం చేశారు.



కేసీఆర్ హయాంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదు. మా ప్రభుత్వంలో ఈ వాటా 43 శాతం వరకు ఉంది. నీటి కేటాయింపుల విషయంలో కాంగ్రెస్ సర్కారు రాజీపడదు. 15 టీఎంసీలతో గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇచ్చాం. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి ఇంకా నీళ్లు వస్తాయని భావిస్తున్నాం.

# పట్టణ పేదల సొంతింటి కలకు తొలి అడుగు

**ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన**
**రాయదుర్గం మల్కం చెరువు సమీపంలో నిర్మాణ పనులకు శ్రీకారం**
**పేదవాడి ఆత్మగౌరవమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యం**
**పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**
**వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే బోనాలు ఎత్తించేలా పనులు పూర్తి చేస్తాం**
**ఖరీదైన ప్రాంతాల్లోనే పేదలకు సొంత ఇళ్లు.. ఉచిత రిజిస్ట్రేషన్‌తో హక్కులు**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21 : మహానగరంలోని క్యూర్ పరిధిలో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలోని మల్కం చెరువు సమీపంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి
మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ పేదలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సాధ్యమైనంత దగ్గరలోనే సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేదలను నగరానికి దూరంగా తరలించడం కాకుండా, ఖరీదైన ప్రాంతాల్లోనే గౌరవంగా నివసించేలా ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను కేవలం నాలుగు గోడలు, పైకప్పుతో పూర్తి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని, పేదవాడికి ఆత్మగౌరవంతో జీవించే చిరునామా ఇవ్వడమే లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ భారీగా ఉన్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎకరం వందల కోట్ల విలువ చేసే ప్రాంతంలో పేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారికి భద్రత, భరోసా కల్పిస్తోందన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, సేల్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా 'క్యూర్' ప్రాంతంలో లాటరీ ఎంపికలను పబ్లిక్‌గా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గంలో తొలి విడతగా 480 ఇళ్ల చొప్పున నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే పలుచోట్ల టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు వేగం పుంజుకుంటాయని చెప్పారు.

ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలల్లో తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. "ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదు. రెండో విడత, మూడో విడత, నాలుగో విడత, ఐదో విడతగా కూడా ఇళ్లు నిర్మిస్తాం. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో 'క్యూర్' ప్రాంతంలో అర్హులైన పేదలకు దశలవారీగా ఇళ్లు అందిస్తాం" అని మంత్రి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, లబ్ధిదారులు తమ ఇల్లు ఎలా కడుతున్నారో మీ కళ్ల ముందే మీరు చూసుకోవచ్చు. వారానికి ఒకసారి వచ్చి నిర్మాణ పనులను పరిశీలించండి. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండి. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.." ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు.. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో 'నాకూ ఒక సొంత అపార్ట్‌మెంట్ ఉంది' అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి" అని మంత్రి కోరారు. గతంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి నగరానికి 30--40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన విధానాలకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డునే పేదలకు ఇళ్లు నిర్మిస్తోందని మంత్రి అన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదల ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు, అమలు చేసిన పనులపై ప్రజలే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

**విజిలెన్స్ బృందాలతో నిరంతరం తనిఖీలు, దాడులు**
**రాష్ట్ర ఆదాయాన్ని పెంచేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి**
**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21: అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా శాఖ పనితీరు, పరిపాలనా అంశాలు, ఆదాయ సమీకరణ, సిబ్బంది నియామకాలు, పదోన్నతులు తదితర అంశాలపై సీఎస్ సమగ్రంగా సమీక్షించారు. శాఖ పరిధిలోని ఖనిజ వనరుల సమర్థవంతమైన వినియోగం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియలను నిబంధనల మేరకు వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది కొరత కారణంగా శాఖ కార్యకలాపాలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలు, అనధికారికంగా ఖనిజాల తరలింపును అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. అక్రమ కార్యకలాపాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, విజిలెన్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు, దాడులు చేపట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా గనులు, భూగర్భ వనరుల శాఖను మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా సమన్వయంతో పనిచేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ జనరల్ (విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్)డి.ఎస్. చౌహాన్, ఐటీఈ అండ్ సీ సంయుక్త కార్యదర్శి, డైరెక్టర్ మైన్స్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ చే జారీ చేయనైనది.

# పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం దోచుకుంది:

**-కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రమ్యా రావు**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21: సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రమ్యారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని ఆమె విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. నేను కేసీఆర్ సొంత అన్న బిడ్డను. కేటీఆర్ ఆరోపిస్తున్నట్లుగా ఆ వందల ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం. మేము కాకుండా సంబంధంలేని సంతోష్ రావు కేసీఆర్ దగ్గర ఎందుకు ఉంటున్నాడు? అని ఆమె ప్రశ్నించారు. ఆయన అడ్డగోలుగా సంపాదించి నన్ను, కవితను ఇంటి నుంచి బయటకు పంపిస్తే నువ్వు (కేటీఆర్) ఎందుకు మౌనంగా ఉంటున్నావు? నీకు సంతోష్ బినామీనా? ఎందుకు భయపడుతున్నావు?' అని రమ్యారావు వ్యాఖ్యానించారు.

**గ్రామానికి సంబంధంలేని వారు కూడా పట్టాలు తీసుకున్నారు**

సంతోష్ రావుకు 2013లో క్వారీలో 25 శాతం వాటా ఉండేదని, 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులో ముంపుకు గురైందంటూ సంతోష్ ఇంటి వాళ్లందరూ ఇళ్ల పట్టాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. కుదురుపాక గ్రామానికి సంబంధం లేని వారు కూడా ప్లాట్లు తీసుకున్నారని విమర్శించారు. కుదురుపాక గ్రామంలో ఒక్క సంతోష్ రావు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 8 ప్లాట్లు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. '2018లో సంతోష్ రావుకు రాజ్యసభలో అవకాశం ఇచ్చారు. ఆ సందర్భంగా సంతోష్ ఒక్క ప్లాట్‌ను మాత్రమే అఫిడవిట్‌లో చూపించారు. 8 ప్లాట్లు తీసుకుని ఒక్క ప్లాటే ఎలా చూపించారు? 200 గజాల భూమిని కూడా వదలకుండా అడ్డగోలు అక్రమాలకు పాల్పడ్డారు. అంతేకాకుండా కుదురుపాక గ్రామంలో మెయిన్ రోడ్డులో బాధితుల భూములను అడ్డగోలుగా కొన్నాడు' అని రమ్యా రావు పేర్కొన్నారు.

## పద్మశాలి సంఘం - హాలియా ఆధ్వర్యంలో డా॥ కొండ లక్ష్మణ్ బాపుజి వర్ధంతి కార్యక్రమం



హాలియా మున్సిపాలిటీ పరిధిలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు డా॥ కుకుడాల ఆంజనేయులు గారి ఆధ్వర్యం లో శ్రీ కొండ లక్ష్మణ్ బాపుజి వర్ధంతి కార్యక్రమన్నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల ద్వార విద్యార్థులకు అందించాలని ప్రభుత్వనికి సూచన చేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు డా॥ కుకుడాల ఆంజనేయులు , కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నమాని సుధాకర్, గౌరవ సలదారులు కొంగరి రమణయ్య , కొంగరి రవి, యువజన సంఘం అధ్యక్షుడు గద్దె నాగరాజు, గుజ్జరి నవీన్, కార్యక్రమంలో పాల్గొన్న వారు మూషీనీ యాదగిరి, అయిటిపాముల హరి బాబు, రాము, గడ్డం కృష్ణయ్య, నామిని ఆనంద్, పలువురు పాల్గొన్నారు.

## బోలక్‌పూర్‌లో గణేష్ మండపాన్ని సందర్శించిన డాక్టర్ కోట నీలిమ

హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,21. నరేందర్ ఆహ్వానం మేరకు బోలక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కోట నీలిమ సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు నిండాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# డేటా సెంటర్స్ గ్రే వాటర్ ప్రభుత్వం కసరత్తు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21: రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో డేటా సెంటర్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. ప్యూర్ (ఔటర్ రింగ్ రోడ్డు – రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలోని పెరీ అర్బన్) ఏరియాలో భారీ స్థాయిలో డేటా సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్ యూనిట్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్కు చెందిన హైపర్ వాల్ట్ అనే కంపెనీ వెయ్యి మెగావాట్ల (ఒక గిగావాట్) సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ కోసం అవగాహన ఒప్పందం
కుదిరింది. కంట్రోల్ ఎస్, ఎన్టీటీ గ్లోబల్, ఎన్టీటీ డేటా, సిఫీ, టిల్, మాన్ గ్లోబల్ హోల్డింగ్స్, కాపిటల్ లాండ్ తదితర సంస్థలతో కూడా ఇప్పటికే ఒప్పందాలు
కుదిరాయి. మొత్తం 11 గిగావాట్ల సామర్థ్యంతో కూడిన డేటా సెంటర్లలో దాదాపు 5 గిగావాట్ల మేర యూనిట్ స్థాపనకు దాదాపు గ్రౌండ్ వర్క్ క్లియర్ అయింది. ఒక్కో మెగావాటు దాదాపు 15 ఎంఎల్డీల చొప్పున నీరు అవసరమవుతుందని అంచనా వేసింది. కేవలం డేటా సెంటర్లకు మాత్రమే కాక ఫార్మా సహా మిగిలిన పరిశ్రమలకు కూడా ఇదే నీటిని ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. 2 వేల ఎంఎల్డీ వాటర్ బ్యాంక్ జలమండలి ఆధ్వర్యంలో ప్రస్తుతానికి రోజుకు 530 మిలియన్ లీటర్లను సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

అత్తాపూర్ ప్లాంట్ 233 ఎంఎల్డీ, నాగోల్ ప్లాంట్ 290 ఎంఎల్డీ సామర్థ్యంతో ఉండగా.. మరో 39 ఎస్టీపీలతో సుమారు 1,900 ఎంఎల్డీల ట్రీటెడ్ వాటర్ బ్యాంక్ను నిర్వహించవచ్చన్నది జలమండలి భావన తెలుస్తుంది. ప్రస్తుతానికి అత్తాపూర్, నాగోల్ ప్లాంట్ నుంచి రోజుకు 530 ఎంఎల్డీ చొప్పున ట్రీటెడ్ వాటర్ ను పరిశ్రమలు, డేటా సెంటర్లకు సప్లై చేయడానికి రామచంద్రాపురం, పటాన్ చెరు , బీహెచ్ఎల్, సుల్తాన్పూర్, గుండ్ల పోచంపల్లి, గాజులరామారం, జీడిమెట్ల, మౌలాలి తదితర రూట్ల మీదుగా పైప్ లైన్
నిర్మాణం కావాల్సి ఉంది.

అత్తాపూర్ ఎస్టీపీ ద్వారా చందనవెల్లి, షాబాద్ ఏరియాలోని పరిశ్రమలకు నీటిని సరఫరా చేయొచ్చని.. నాగోల్ నుంచి మిగిలిన
పరిశ్రమలకు దాదాపు 57 కి.మీ. పైప్లైన్తో సప్లై చేయొచ్చన్నది జలమండలి అంచనా వేసింది.

మొత్తంగా మూసీ పునరుజ్జీవనం ఫస్ట్ ఫేజ్తో దాదాపు 1,900 ఎంఎల్డీలను ఎస్టీపీల ద్వారాల సప్లై చేయొచ్చని జలమండలి భావిస్తున్నది. ఈ ఆలోచనతోనే డేటా సెంటర్లు ఎన్ని వచ్చినా నీటిని సప్లై చేయడానికి ఇబ్బంది లేదని ప్రభుత్వం ధీమాతో ఉంది.

**జలమండలికి ఆదాయం**

డేటా సెంటర్లు, పరిశ్రమలకు సరఫరా చేసే ట్రీటెడ్ వాటర్ ధరను ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేయకపోయినా.. తక్కువ ధరతో మొదలుపెట్టి, డిమాండ్ పెరిగిన తర్వాత రివైజ్ చేయాలని జలమండలి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పుడు డొమెస్టిక్ అవసరాలకు సరఫరా చేస్తున్న నీటి ధర 5వేల లీటర్లకు రూ. 500 చొప్పున ఉండగా, ఇందులో సగానికంటే తక్కువ ధరకే డేటా సెంటర్లకు ఇవ్వాలని సర్కార్ ఆలోచిస్తుంది. ప్రారంభంలో ఒక కిలో లీటర్ కు రూ.12 చొప్పున వసూలు చేస్తే రోజుకు 530 మిలియన్ లీటర్ల చొప్పున సంవత్సరానికి జలమండలికి రూ.232 కోట్ల ఆదాయం సమకూరుతుంది.

ఒకవేళ దీన్ని రూ.20గా ఫిక్స్ చేస్తే రూ.387 కోట్లు, రూ. 25గా ఫిక్స్ చేస్తే రూ.484 కోట్ల మేర సమకూరుతుంది.

అమెజాన్ లాంటి కొన్ని డేటా సెంటర్లు సొంతంగానే ఎస్టీపీలను నిర్మించుకుంటున్నాయి. 7 మిలియన్ లీటర్ల ట్రీటెడ్ వాటర్ ను సొంతంగానే రెడీ చేసుకుంటున్నది. మైక్రోసాఫ్ట్ సైతం 310 ఎంఎల్డీలలో కొంత సొంత ఎస్టీపీల ద్వారా సర్దుబాటు చేసుకుంటుంది.

ఎలాగూ గోదావరి నీటిని మూసీకి డైవర్ట్ చేసేలా పైప్లైన్ నిర్మించాలన్న ప్రభుత్వ ఆలోచనతో నగరం తాగునీటి అవసరాలు తీరనున్నాయి.

## శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం

**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**



హాలియా: హాలియా పట్టణంలోని పేరూరు రోడ్డులో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు 29 సంవత్సరాలు పూర్తి చేసుకుని 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు.

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ఏడాది మరింత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కమిటీ సభ్యులు బచ్చు సతీష్, బచ్చు వెంకన్న, సముద్రాల అరవింద్, పొట్టుముత్తు వెంకటేష్, పోలిశెట్టి మహేష్, ఉప్పల శ్రీను, నోముల మహేష్, కర్నాటి గురునాథం, రవీందర్, కుక్కడపు సంతోష్, అక్కి నాగరాజు, బచ్చు విశ్వనాథ్, పామిడి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

మంగళవారం సెప్టెంబర్ 22,2026

www.trinetnews.com

# బీసీ మహిళలకు 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం అప్లికేషన్ ప్రక్రియ ,పథకం అమలుపై చర్చ

**బీసీ గురుకులాలు, హాస్టల్ ల పనితీరుపై చర్చ**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:
బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, విద్యా కార్యక్రమాలపై మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీ మహిళలకు అందిస్తున్న 'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం అప్లికేషన్ ప్రక్రియ,పథకం అమలు, బీసీ గురుకులాలు, హాస్టళ్ల పనితీరు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు.

'ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు' పథకం కింద ఇప్పటివరకు 4 లక్షల 6 వేల దరఖాస్తులు అందినట్లు అధికారులు మంత్రికి వివరించారు. కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 30వ తేదీతో ముగియనున్నందున, అర్హులైన బీసీ మహిళలకు పథకం ప్రయోజనం అందేలా ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**గురుకులాలు, హాస్టళ్లలో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం**

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు, బీసీ హాస్టళ్ల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు.



విద్యార్థులకు పాఠ్యప్రణాళికతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం మరింత మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని మంత్రి సూచించారు. గురుకులాలు, హాస్టళ్లలో విద్యా ప్రమాణాల మెరుగుదల, మౌలిక వసతుల కల్పన, క్రీడలకు ప్రాధాన్యం, సిబ్బంది నియామకాలు, డిజిటల్ విద్య, ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, కుల సంఘాలతో సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

**బీసీల ఆర్థికాభివృద్ధికి చర్యలు**

బీసీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నైపుణ్యాభివృద్ధితో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.
విద్యార్థులు చదువుతో పాటు తమ ప్రతిభను వివిధ రంగాల్లో అభివృద్ధి చేసుకునేలా అవసరమైన అవకాశాలను కల్పించాలని అధికారులకు సూచించారు.

**గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి**

రాష్ట్రంలో మొత్తం 327 బీసీ గురుకుల పాఠశాలలు ఉండగా, ప్రస్తుతం కేవలం 21 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో, వివిధ జిల్లాల్లో గురుకుల పాఠశాలలకు సొంత భవనాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థల సేకరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే స్థలం అందుబాటులో ఉన్న గురుకుల పాఠశాలలకు భవనాల నిర్మాణం చేపట్టేందుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కతో చర్చించి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అలాగే బీసీ గురుకులాలు, హాస్టళ్ల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. బీసీ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.
సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాల మాయాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు ఘనంగా ఏర్పాట్లు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:
రాష్ట్రంలో ఈ ఏడాది డిసెంబర్ 11 నుండి 23 వరకు నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 పోటీలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో పోటీల ఏర్పాట్లపై సచివాలయం లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను శాఖల వారీగా మంత్రి సమీక్షించారు. క్రీడా వేదికల సిద్ధత, మౌలిక సదుపాయాల కల్పన, క్రీడాకారుల వసతి, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలు, ఆహారం, పరిశుభ్రత, స్వాగత ఏర్పాట్లు, ప్రచార కార్యక్రమాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.
దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే యువ క్రీడాకారులకు తెలంగాణలో అత్యుత్తమ వసతులు




కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి క్రీడా వేదికలో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, పోటీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి పోటీలు తెలంగాణలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మరిన్ని అవకాశాలను కల్పిస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తెలంగాణ ఆతిథ్యానికి, క్రీడా రంగంలో రాష్ట్ర ప్రతిష్ఠకు తగిన స్థాయిలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.
ఈ సమీక్ష సమావేశంలో మంత్రి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎండి సోని బాలదేవి, క్రీడా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

**సర్దార్ పటేల్ కళాశాల**
**పద్మారావ్‌నగర్, సికింద్రాబాద్**

హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,21.
సర్దార్ పటేల్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలో 2026 సెప్టెంబర్ 18 నుండి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా విద్యార్థులు, విద్యార్థినులు చురుకుగా పాల్గొని, కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు, పరిసరాలను మెరుగుపరిచేందుకు సమిష్టిగా కృషి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత మరియు సమాజ సేవ పట్ల నిబద్ధత స్పష్టంగా ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో శ్రీ పి. హరినాథ్ రెడ్డి, అన్వర్ సాదత్ , డా. ఎన్. హేమలత, బాబు, రాజేశ్వర్, అలాగే ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పి. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ, శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రాంగణ పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని,



ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు.
అన్వర్ సాదత్ మాట్లాడుతూ, విద్యార్థులు చేపట్టే ఇలాంటి అర్థవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రోత్సాహం మరియు సహకారం అందిస్తుందని తెలిపారు.
డా. ఎన్. హేమలత ప్రిన్సిపాల్, విద్యార్థులు ప్రదర్శించిన



ఉత్సాహభరితమైన పాల్గొనడం, సమిష్టి కృషి మరియు టీమ్‌వర్క్‌ను అభినందించారు.
మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ శ్రమదాన కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, సమిష్టి కృషి మరియు సామాజిక బాధ్యత యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, కళాశాల ప్రాంగణాన్ని మరింత పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంలో దోహదపడింది.

# గణేష్ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన గణ నాధులను సోమవారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.





హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్,21.
గణేష్ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన గణ నాధులను సోమవారం మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**రాంగోపాల్ పేట డివిజన్...**

రాంగోపాల్ పేట డివిజన్ లోని విక్టోరియా గంజ్ లో టీమ్ విక్టోరియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధుడిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కోటేశ్వర్ గౌడ్, చంద్ర ప్రకాష్, అరుణ్ భట్, జనార్దన్, నిర్వాహకులు శివ, పవన్, మనోజ్, సన్నీ, చిన్న తదితరులు ఉన్నారు.

**భోలక్ పూర్ లో...**

బన్సీలాల్ పేట డివిజన్ లోని భోలక్ పూర్ లో శ్రీ సాయి సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధుడిని సోమవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, కొత్తూరు వెంకట్, వినోద్, శ్రీకాంత్ రెడ్డి, ముక్కా శ్రీనివాస్, సురేష్, నిర్వాహకులు సాయి, నవీన్, చింటూ, కార్తీక్ తదితరులు ఉన్నారు.

# విద్యతో పాటు విలువలు బాధ్యత అవసరం

**-హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:
విద్యతో పాటు విలువలు బాధ్యత అవసరమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో ఎడ్వాంటా డిగ్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థుల జీవితంలో ఒక ఒక దశ పూర్తయిందని మాత్రమే కాకుండా కొత్త బాధ్యతలు అవకాశాలకు నాంది అని తెలిపారు. డిగ్రీ పట్టా పొందిన విద్యార్థులు తమ విద్యను సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ, విద్యార్థులు అవకాశాలను సృష్టించుకునే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. డిగ్రీతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతికతపై అవగాహన, నిర్ణయాలు తీసుకుని నైపుణ్యం నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ అనురాధ, కళాశాల డైరెక్టర్ చాందిని చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి అనుమతి ఇవ్వాలంటూ ట్యాంక్ బండ్ పై నిరసన



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:
నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ట్యాంక్ బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతి ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఆందోళనకు దిగారు. నిమజ్జనంపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్ బండ్ వద్ద బైఠాయించారు. నిరసనలో భాగంగా అక్కడ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను ఉత్సవ సమితి ప్రతినిధులు తొలగించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పలువురు పోలీసులు కిందపడిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్‌పై గణేశ్ నిమజ్జనానికి అనుమతి ఇవ్వాల్సిందేనని భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బారికేడ్లను తొలగించిన అనంతరం వారు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, గణేశ్ నిమజ్జనం వేళ ట్యాంక్ బండ్ వద్ద ఆంక్షలపై ఉత్సవ సమితి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ, ట్యాంక్ బండ్ వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ట్యాంక్ బండ్ వద్ద నిరసనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# తెలుగు ప్రెస్ రిలీజ్



**'చాయ్ విత్ సైనా' ద్వారా సస్టైనబుల్ మెన్స్ట్రువల్ హైజీన్‌పై అవగాహనకు ప్రముఖులు, వైద్యులు, మార్పు తీసుకువచ్చే నాయకుల సమిష్టి మద్దతు**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 21 :
సుహార్ధ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "జష్ట్రుఖఅ షఉష్ట్ర ౹ాఖఅఖ --ాా జబజూ శీట ఎఖ. ాా జశీఅజవతీఝ్‌అశీఅ. ాా ఙుబంవ." కార్యక్రమం హైదరాబాద్‌లోని మెడికవర్ హాస్పిటల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, వైద్యులు, జూ= నిపుణులు, పారిశ్రామికవేత్తలు, దాతలు, సామాజిక సేవా రంగ ప్రముఖులు, చేంజ్‌మేకర్లు హాజరై సస్టైనబుల్ మెన్స్ట్రువల్ హైజీన్, మహిళల ఆరోగ్యం, గౌరవం మరియు అవగాహనపై తమ మద్దతును తెలిపారు.
సుహార్ధ్ ఫౌండేషన్ యొక్క వీఅంంఅశీఅ 2030 --- 1 మిలియన్ నిరుపేద బాలికలు మరియు మహిళలకు సస్టైనబుల్ మెన్స్ట్రువల్ హైజీన్ ద్వారా సాధికారత కల్పించడం, అలాగే దేశవ్యాప్తంగా ౹ావతీఅశీఎ ౹ాశీజవతీఎను నిర్మూలించే దిశగా పనిచేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.
ఈ సందర్భంగా ఖీశీతీఎవతీ ఔశీతీశ్రీఎ చీశీ. 1 దీఖఎఎఅత్‌శీఅ జష్ట్రుఎజూఅశీఅ సైనా నెహ్వాల్ సుహార్ధ్ ఫౌండేషన్‌కు ౹ాశీఎఖశ్రీ ాాఎఖంయఖఎశీతీగా తన అనుబంధాన్ని కొనసాగించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సైనా నెహ్వాల్‌తో కలిసి దేశవ్యాప్తంగా బాలికలు మరియు మహిళల్లో రుతుక్రమ ఆరోగ్యం, పరిశుభ్రత, గౌరవం, అవగాహన మరియు అందుబాటుపై మరింత విస్తృతమైన చర్చలను తీసుకెళ్లాలని సుహార్ధ్ ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది.
ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న సుహార్ధ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు హితేషి దత్తా, మెన్స్ట్రువల్ హైజీన్ మరియు ౹ావతీఅశీఎ ౹ాశీజవతీఎపై చేస్తున్న కృషికి లి"ఖఎషశీఖఅ శీట ×అఎఖ"లిగా గుర్తింపు పొందారు.
కార్యక్రమానికి జయేష్ రంజన్ గారు, నవాబ్ రౌనక్ యార్ ఖాన్ సాహెబ్, డా. జయంతి రెడ్డి గారు, డా. మంజుల అనగాని గారు, డా. శిల్పి రెడ్డి గారు, డా. విమీ బింద్రా గారు, ఎరయా ఫెర్టిలిటీకి చెందిన డా. ఐశ్వర్య గారు, డా. పృథ్వీ పెరుమ్ గారు, డా. శాలిని నారాయణ్ గారు, డా. నితిన్ చావ్లా గారు, గీతా భాస్కర్ గారు, శైలజ కోట గారు, సుమన్ ఎఎకి చెందిన డా. నీలిమా ఆర్య గారు, సుధా జైన్ మరియు దీఅస్త్రస్త్ర దీశీం 8 ఫేమ్ సోనియా యష్, తదితర జూ= నాయకులు, వైద్యులు, సామాజిక సేవా రంగ ప్రముఖులు మరియు చేంజ్‌మేకర్లు హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యంగా అవగాహనతో పాటు అందుబాటుపై దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలికలకు ఆర్గానిక్ మెన్స్ట్రువల్ హైజీన్ ప్యాడ్స్‌తో పాటు సుహార్ధ్ రూపొందించిన ౹ాబర్ఖఅఖఎశ్రీవ వీవఅర్‌తీఖశ్రీ ఎఎస్త్రఅవఅవ ాాఖతీవఅవం దీశీశీఎశ్రీవ్ం అందించారు. ఈ బుక్‌లెట్ల ద్వారా రుతుక్రమం, పరిశుభ్రత, పర్యావరణహితం, వ్యక్తిగత గౌరవం మరియు ౹ాజూా అవగాహన వంటి అంశాలపై బాలికలకు వయసుకు అనుగుణమైన అవగాహన కల్పించబడింది.
అలాగే ప్రముఖ వైద్య నిపుణులతో మహిళల ఆరోగ్యం, మెన్స్ట్రువల్ హెల్త్, ఎండోమెట్రియోసిస్, ఫెర్టిలిటీ, మెనోపాజ్, మెన్స్ట్రువల్ ప్రొడక్ట్స్ మరియు బాలికలకు చిన్న వయసు నుంచే సరైన అవగాహన అవసరం వంటి కీలక అంశాలపై చర్చలు నిర్వహించారు.
లి"జష్ట్రుఖఅ షఉష్ట్ర ౹ాఖఅఖ"లిను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, దేశవ్యాప్తంగా ౹ాబర్ఖఅఖఎశ్రీవ వీవఅర్‌తీఖశ్రీ ఎఎస్త్రఅవఅవపై అవగాహన మరియు అందుబాటును పెంచే ఒక విస్తృతమైన సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని సుహార్ధ్ ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది.
వీఅంంఅశీఅ 1 వీఅశ్రీశ్రీఅశీఅ ఎఎ 2030.
1 మిలియన్ బాలికలు ఙ మహిళలకు సాధికారత --- సస్టైనబుల్ మెన్స్ట్రువల్ హైజీన్ ద్వారా.

# అవగాహనా లోపమా.. లేక నిర్లక్ష్యమా..!?

తాగునీటి వృథాపై జలమండలి సీరియస్
జూబ్లీహిల్స్‌లో ఆకస్మిక తనిఖీలు.. ఐదుగురికి జరిమానాలు
ఇకపై నగరవ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం
రెండోసారి పట్టుబడితే నీటి కనెక్షన్ తొలగింపు
ప్రజలకే కాదు.. జలమండలి వ్యవస్థలో నీటి వృథాకూ చెక్
లీకేజీ గుర్తిస్తే 24 గంటల్లో మరమ్మతు..
నిర్లక్ష్యం చేస్తే అధికారులపైనా చర్యలు.. సిబ్బందిని కూడా బాధ్యులు చేయడం..



నీటిని వృథా చేస్తే... రేపటి పరిస్థితి ఏంటి..?
ఒకవైపు ఎల్-నినో.. వర్షాభావ పరిస్థితులు... ఇటు ఖాళీ అవుతున్న మంజీరా.. సింగూరు..
మరోవైపు పెరుగుతున్న నీటి అవసరాలు...!
నీటిని పొదుపుగా వాడండి... ఒక్క చుక్కనూ వృథా చేయొద్దు.. అంటూ జలమండలి పదేపదే అవగాహన కల్పిస్తోంది.
అయినా కొందరిలో మార్పు రావడం లేదు...!
తాగునీటితో ఫ్లోర్లు కడగడం... వాహనాలు శుభ్రం చేయడం... నల్లాలు తెరిచి వదిలేయడం... ఓవర్ హెడ్ ట్యాంక్ నిండినా పట్టించకపోవడం..
అవగాహన లేకనా.. !? లేదా ఉదేశ్యపూర్వకంగా చేస్తున్నారా..!??
మొదట్లో అవగాహనా కల్పించారు.. అయినా హెచ్చరించారు..
వినకంటే మొదట్లో రూ. 1000 జరిమానాలు విధించారు..
ఇలా రూ.5 వేలు, రూ.10 వేలు, రూ.20 వేల వరకు జరిమానాలు విధించినా నీటి వృథా ఆగడంలేదు..!?
ఈ రోజు మనం వృథా చేసే ప్రతి నీటి చుక్క... రేపు మరొకరి తాగునీటి అవసరం కావచ్చు..!
జరిమానా విధించడం జలమండలి లక్ష్యం కాదు... నీటి వృథాను అరికట్టడమే లక్ష్యం.
నీరు ఉంటేనే నగరానికి భరోసా. మార్పు మన నుంచే మొదలవ్వాలి.
నీటిని వృథా చేయకండి.. బాధ్యతగా వినియోగించండి..!!

ఈ పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడండి.. ఒక్క చుక్కనూ వృథా చేయొద్దు.. అంటూ జలమండలి పదేపదే అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు వినియోగదారుల వైఖరిలో మార్పు రాకపోవడంపై జలమండలి ఆందోళన వ్యక్తం చేసింది.

తాగునీటితో ఫ్లోర్లు, వాహనాలు కడగడం, అవసరం లేకున్నా నల్లాలను తెరిచి ఉంచడం, ఓవర్‌హెడ్ ట్యాంకులు నిండిపోయి నీరు పొంగిపోతున్నా పట్టించుకోకపోవడం వంటి చర్యల వల్ల విలువైన తాగునీరు వృథా అవుతోందని పేర్కొంది.

మొదట అవగాహన కల్పించాం.. హెచ్చరించాం.. అయినా మార్పు రాకపోవడంతో జరిమానాలు విధించాల్సిన పరిస్థితి ఏర్పడిందని జలమండలి తెలిపింది. గతంలో రూ.1,000 నుంచి ప్రారంభించి, ఉల్లంఘన తీవ్రతను బట్టి రూ.5 వేలు, రూ.10 వేలు, రూ.20 వేల వరకు జరిమానాలు విధించిన సందర్భాలు ఉన్నప్పటికీ కొందరిలో ఇంకా బాధ్యత కొరవడుతోందని పేర్కొంది.

జూబ్లీహిల్స్‌లో ఆకస్మిక తనిఖీలు:

తాగునీటి వృథాను అరికట్టే చర్యల్లో భాగంగా సోమవారం ఉదయం నీటి సరఫరా సమయంలో జూబ్లీహిల్స్ ప్రాంతంలో జలమండలి అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తాగునీటిని అనవసరంగా వృథా చేస్తున్న ఐదుగురు వినియోగదారులను గుర్తించి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు.

తనిఖీల సందర్భంగా రోజువారీ పనుల్లో కేవలం ఒక్క నిమిషంలోనే ఎంత నీరు వృథా అవుతుందో వివరించే కరపత్రాలను చూపిస్తూ వినియోగదారులకు అవగాహన కల్పించారు. పలువురు వినియోగదారులు నీటి వినియోగంలో బాధ్యతగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించడం సానుకూల పరిణామమని అధికారులు తెలిపారు. నీటి వృథాను అరికట్టేందుకు జరిమానాలు విధించడం అవసరమైన చర్యేనని కొందరు వినియోగదారులు స్వయంగా అభినందించారు.

ఈ రోజు మనం నిర్లక్ష్యంగా వృథా చేసే ప్రతి నీటి చుక్క.. రేపు మరొకరి తాగునీటి అవసరం కావచ్చు. జరిమానాలు విధించడం జలమండలి లక్ష్యం కాదు.. నీటి వృథాను అరికట్టడమే లక్ష్యం. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జలమండలి స్పష్టం చేసింది.

ఇకపై తనిఖీలు ముమ్మరం.. రెండోసారి పట్టుబడితే కనెక్షన్ తొలగింపు:

తాగునీటి వృథాపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరించనున్నట్లు జలమండలి హెచ్చరించింది. నగరవ్యాప్తంగా నీటి సరఫరా సమయాల్లో ఆకస్మిక తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించింది.

తాగునీటిని వృథా చేస్తూ మొదటిసారి పట్టుబడిన వారికి నిబంధనల ప్రకారం జరిమానా విధిస్తామని, అదే వినియోగదారుడు రెండోసారి నీటిని వృథా చేస్తూ పట్టుబడితే సంబంధిత నీటి కనెక్షన్‌ను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

ప్రజలకే కాదు.. జలమండలి వ్యవస్థలో నీటి వృథాకూ చెక్:

ప్రజలకు నీటిని పొదుపుగా వినియోగించాలని సూచిస్తున్న జలమండలి.. తన వ్యవస్థలో జరిగే నీటి వృథాను అరికట్టడంపైనా అంతే బాధ్యతగా వ్యవహరించాలని నిర్ణయించింది.

జలమండలి పరిధిలో సుమారు 15 వేల కిలోమీటర్లకు పైగా విస్తరించిన తాగునీటి పైప్‌లైన్ నెట్‌వర్క్ ఉండగా, పైప్‌లైన్ లీకేజీల కారణంగా విలువైన తాగునీరు వృథా కాకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుంది.

ఎక్కడైనా పైప్‌లైన్ లీకేజీ గుర్తించిన వెంటనే స్పందించి, గరిష్ఠంగా 24 గంటల్లోగా లీకేజీని అరికట్టి మరమ్మతులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. తరచూ లీకేజీలు ఏర్పడే ప్రాంతాలను గుర్తించి కేవలం తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, వాటి మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని స్పష్టం చేసింది.

నీటిని వృథా చేయొద్దని ప్రజలకు చెబుతున్నప్పుడు.. జలమండలి కూడా తన వ్యవస్థలో ఒక్క చుక్క నీరు వృథా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉంది. ప్రజల నీటి వృథాపై ఎంత కఠినంగా వ్యవహరిస్తామో.. పైప్‌లైన్ లీకేజీల విషయంలో అధికారుల నిర్లక్ష్యంపైనా అంతే కఠినంగా వ్యవహరిస్తాం. లీకేజీ తెలిసినా నిర్ణీత సమయంలో స్పందించకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవు.. అని హెచ్చరించింది.

ప్రతి చుక్కకూ బాధ్యత:

నీటి పొదుపు ప్రజల బాధ్యత మాత్రమే కాదు.. జలమండలి బాధ్యత కూడా. ప్రజలు తమ ఇళ్ల వద్ద నీటిని వృథా చేయకుండా బాధ్యతగా వినియోగించాలి. జలమండలి తన పైప్‌లైన్ వ్యవస్థలో లీకేజీల ద్వారా నీటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటుంది.

ప్రజల నిర్లక్ష్యమైనా.. వ్యవస్థలో లీకేజీ అయినా.. నీటి వృథా ఎక్కడ జరిగినా అరికట్టడమే జలమండలి లక్ష్యం.

నీటిని వృథా చేయొద్దు.. అవసరమైనంత మాత్రమే వినియోగించండి.

# ప్రజాపాలనలో లాభాల శిఖరానికి ఏపీహెచ్ఎంఈఎల్

- మూడేళ్లలో రూ.34.20 కోట్ల నికర లాభం
- 2025-26లోనే రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల లాభాలు
- మూసివేత అంచుల నుంచి జాతీయస్థాయి సంస్థగా ఎదిగే దిశగా అడుగులు
- సింగరేణి నిర్వహణ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కొత్త ఉత్సాహం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో విస్తరణ చర్యలు



దాదాపు మూడు దశాబ్దాల క్రితం రూ.21 కోట్ల పేరుకుపోయిన నష్టాలు.. మూతపడే పరిస్థితి.. కానీ, సింగరేణి ఆధీనంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటి వరకు రూ.60.85 కోట్ల లాభాలు (సంచిత లాభాలు). అందులోనూ గత మూడేళ్లలోనే రూ.34.20 కోట్ల నికర లాభాలు ఆర్జించడం విశేషం. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగ సంస్థగా మనుగడే ప్రశ్నార్థకంగా మారిన ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఏపీఎచ్ఎంఈఎల్) ఇప్పుడు సింగరేణి అనుబంధ సంస్థగా ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత లాభాల బాటలో దూసుకుపోతోంది.

ముఖ్యంగా గత మూడేళ్లుగా సంస్థ ఆర్థిక పనితీరు గణనీయంగా మెరుగుపడింది. 2023 డిసెంబరులో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి విస్తరణతోపాటు దాని అనుబంధ సంస్థ ఏపీఎచ్ఎంఈఎల్‌ను జాతీయస్థాయి సంస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చేపట్టిన చర్యలు సంస్థకు నూతన జవసత్వాలను అందించాయి.

సింగరేణితోపాటు ఇతర భారీ పరిశ్రమలకు యంత్రాలు, వాటి విడిభాగాలను తయారు చేసి సరఫరా చేస్తున్న ఏపీఎచ్ఎంఈఎల్ తన 50 ఏళ్ల చరిత్రలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.

మూడేళ్లుగా వరుస లాభాలు

ఒకప్పుడు తీవ్ర నష్టాలతో మూసివేత అంచులకు చేరిన ఏపీఎచ్ఎంఈఎల్ ఇప్పుడు వరుసగా లాభాలను నమోదు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1.05 కోట్లు, 2024-25లో రూ.9.87 కోట్లు, 2025-26లో రూ.23.33 కోట్ల నికర లాభాలను సాధించడం విశేషం. దీంతో 1998-99 లో సింగరేణి ఆధీనంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటి వరకు(2025-26 ) సంస్థ ఆర్జించిన మొత్తం లాభాలు రూ.60.85 కోట్లకు చేరాయి.

జాతీయ స్థాయికి ఏపీఎచ్ఎంఈఎల్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, దిశానిర్దేశంతో సింగరేణి నాయకత్వంలో ఏపీఎచ్ఎంఈఎల్‌ను జాతీయ స్థాయిలో పోటీపడే సంస్థగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. గత ఏడాది ఆగస్టులో ఉప ముఖ్యమంత్రి స్వయంగా ఏపీఎచ్ఎంఈఎల్ ప్లాంటును సందర్శించి సంస్థ పనితీరు, అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. సంస్థ కేవలం తెలుగు రాష్ట్రాల్లోని పరిశ్రమలకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త తరహా యంత్రాలు, యంత్ర విడిభాగాలను తయారు చేయడంతోపాటు ఉత్పత్తులను విస్తరించి కొత్త మార్కెట్లను సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్లాంటులో పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి కార్మికులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు.

సింగరేణి నుంచి.. దేశంలోని దిగ్గజ సంస్థల వరకు

గతంలో ప్రధానంగా సింగరేణి వంటి సంస్థలకు యంత్రాలు, విడిభాగాలను సరఫరా చేసిన ఏపీఎచ్ఎంఈఎల్ ఇప్పుడు తన మార్కెట్‌ను దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. బీహెచ్ఈఎల్, జెన్‌కో, ఎన్ఎండీసీ, ఆర్ఐఎన్ఎల్ వంటి ప్రముఖ సంస్థలకు కూడా యంత్రాలు, విడిభాగాలను సరఫరా చేస్తూ జాతీయస్థాయిలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది.

కొత్త సంస్థల నుంచి ఆర్డర్లు సాధించడం, ఉత్పత్తుల్లో వైవిధ్యం తీసుకురావడం, వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టడం సంస్థ ఆర్థిక పనితీరు మెరుగుపడటానికి దోహదపడుతున్నాయి.

మూసివేత అంచుల నుంచి విజయప్రస్థానం

పరిశ్రమలకు యంత్ర విడిభాగాలు, చిన్నతరహా యంత్రాలను తయారు చేసి సరఫరా చేయడంతోపాటు స్థానికులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో 1976లో విజయవాడకు సమీపంలోని కొండపల్లి వద్ద 209 ఎకరాల్లో ఏపీఎచ్ఎంఈఎల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో మొదట అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ కు (ఏపీ ఐడీసీ) 62.35 శాతం వాటా ఉండగా.. పబ్లిక్ షేర్ హోల్డర్స్ కు 35.08 శాతం, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 2.56 శాతం వాటా ఉండేది.

ప్రారంభ దశలో ఆశించిన స్థాయిలో ఆర్డర్లు రాకపోవడం, అవసరానికి మించి సిబ్బందిని నియమించుకోవడం తదితర కారణాలతో సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఒక దశలో ఉద్యోగుల సంఖ్య సుమారు 800కు చేరింది. నష్టాలు పెరగడంతో 1992లో సంస్థను బీఐఎఫ్ఆర్‌కు నివేదించగా, 1993 నాటికి ఆర్థికంగా తీవ్ర సంక్షోభంలోకి వెళ్లింది. 1997-98 నాటికి 21 కోట్ల రూపాయల నికర నష్టాలతో సతమతవుతోంది. పరిస్థితి మరింత దిగజారడంతో 2002 నవంబరు 28న సంస్థ మూసివేతకు సంబంధించి బీఐఎఫ్ఆర్ ఉత్తర్వులు జారీ చేసే స్థితికి చేరింది.

కొత్త ఊపిరి పోసిన సింగరేణి

ఏపీఎచ్ఎంఈఎల్ సంక్షోభంలో ఉన్న సమయంలో దానిని ఆదుకునేందుకు సింగరేణి ముందుకొచ్చింది. 1994 నుంచి సింగరేణికి అవసరమైన కొన్ని యంత్రాలు, విడిభాగాల కొనుగోలుకు ఏపీఎచ్ఎంఈఎల్‌కు ఆర్డర్లు ఇవ్వడం ప్రారంభించింది. భూగర్భ గనుల్లో కార్మికుల రవాణాకు ఉపయోగించే మ్యాన్ రైడింగ్ సిస్టమ్స్, భారీ షావెల్స్‌కు అవసరమైన బకెట్లు, రూఫ్ బోల్టింగ్ రాడ్లు తదితర ఉత్పత్తులకు ఆర్డర్లు ఇచ్చి సంస్థకు అండగా నిలిచింది.

అయితే కేవలం ఆర్డర్లు ఇవ్వడం ద్వారా సంస్థను పూర్తిస్థాయిలో గట్టెక్కించడం సాధ్యం కాకపోవడంతో ఏపీఎచ్ఎంఈఎల్‌లో పెట్టుబడులు పెట్టి నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు సింగరేణి ముందుకొచ్చింది.

1997-98లో రూ.9.18 కోట్ల ఈక్విటీ పెట్టుబడితో ఈ ప్రక్రియను ప్రారంభించింది. అనంతరం సింగరేణి మొత్తం రూ.14.08 కోట్ల పెట్టుబడితో 81.54 శాతం వాటాను కలిగి ప్రధాన భాగస్వామిగా మారింది. ప్రస్తుతం పబ్లిక్ షేర్ హోల్డర్లకు 11.81 శాతం, ఏపీ ఐడీసీకి 5.79 శాతం వాటా, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 0.86 శాతం వాటా కలిగి ఉంది.

సింగరేణి నిర్వహణతో మారిన దశ

సంస్థను లాభాల బాట పట్టించేందుకు ఆర్డర్లు ఇవ్వడమే కాకుండా నిర్వహణలోనూ సింగరేణి కీలక పాత్ర పోషించింది. సింగరేణి నుంచి జనరల్ మేనేజర్ స్థాయి అధికారిని ఏపీఎచ్ఎంఈఎల్ ఎండీగా నియమించడంతోపాటు పర్సనల్, ఇతర కీలక విభాగాల నిర్వహణకు అధికారులను నియమించింది.

ఇటీవల కాలంలో ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత అప్మెల్ లో సింగరేణి నిర్వహణ పద్ధతులు, వ్యయ నియంత్రణ, ఉత్పాదకత పెంపు, కొత్త ఆర్డర్ల సాధన వంటి చర్యలతో ఏపీఎచ్ఎంఈఎల్ క్రమంగా ఆర్థికంగా బలోపేతమైంది. ఒకప్పుడు నష్టాల్లో ఉన్న సంస్థ గణనీయమైన లాభాలు ఆర్జించే స్థాయికి చేరింది.

విద్యుత్ ఖర్చు తగ్గించేందుకు 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్

ఏపీఎచ్ఎంఈఎల్‌ను మరింత లాభదాయకంగా మార్చేందుకు వ్యయ నియంత్రణపైనా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ప్లాంట్ ప్రాంగణంలో 300 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఏపీఎచ్ఎంఈఎల్ ప్రస్తుతం తన ప్లాంట్ విద్యుత్ అవసరాలకు ఏటా సుమారు రూ.60 లక్షలు ఖర్చు చేస్తోంది. కొత్త సోలార్ ప్లాంట్‌తో విద్యుత్ వ్యయం గణనీయంగా తగ్గనుంది.

300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ద్వారా రోజుకు సుమారు 1,200 కిలోవాట్ అవర్‌ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. దీనివల్ల నెలకు సుమారు రూ.2 లక్షల వరకు విద్యుత్ ఖర్చు ఆదా అయ్యే అవకాశం ఉంది.

సోలార్ ప్లాంట్ నిర్మాణానికి సుమారు రూ.1.24 కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, విద్యుత్ బిల్లుల రూపంలో వచ్చే ఆదాతో దాదాపు ఐదేళ్లలో ఈ పెట్టుబడిని తిరిగి పొందే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత ప్రతి ఏడాది విద్యుత్ వ్యయం తగ్గడం ద్వారా సంస్థకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. విద్యుత్ ఖర్చుల ఆదాతోపాటుగా క్లీన్ ఎనర్జీ దిశగా వేసిన ఒక గొప్ప ముందడుగా భావించవచ్చు.

మరింత విస్తరణ దిశగా..

ఏపీఎచ్ఎంఈఎల్‌ను జాతీయ స్థాయి భారీ ఇంజినీరింగ్ సంస్థగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలపై ప్లాంట్ అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క స్వయంగా ప్లాంటును సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం, ఉద్యోగులు, కార్మికులతో మాట్లాడటం, మౌలిక వసతుల

## గనులు, భూగర్భ వనరుల శాఖపై సీఎస్ సమీక్ష

- అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి
- విజిలెన్స్ బృందాలతో నిరంతరం తనిఖీలు, దాడులు
- శాఖలో నియామకాలు, పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేయాలి
- రాష్ట్ర ఆదాయాన్ని పెంచేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా శాఖ పనితీరు, పరిపాలనా అంశాలు, ఆదాయ సమీకరణ, సిబ్బంది నియామకాలు, పదోన్నతులు తదితర అంశాలపై సీఎస్ సమగ్రంగా సమీక్షించారు. శాఖ పరిధిలోని ఖనిజ వనరుల సమర్థవంతమైన వినియోగం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియలను నిబంధనల మేరకు వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది కొరత కారణంగా శాఖ కార్యకలాపాలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలు, అనధికారికంగా ఖనిజాల తరలింపును అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. అక్రమ కార్యకలాపాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, విజిలెన్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు, దాడులు చేపట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.

అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా గనులు, భూగర్భ వనరుల శాఖను మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా సమన్వయంతో పనిచేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ జనరల్ (విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్)డి.ఎస్. చౌహాన్, ×ుజుడజ సంయుక్త కార్యదర్శి, డైరెక్టర్ మైన్స్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10 లక్షల గంజాయి పట్టివేత

- 28 కేజీల గంజాయి పట్టివేత..
- ఏపీ ఎజెన్సీ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు గంజాయి రవాణ

ముగ్గురు నిందితుల అరెస్ట్..

మల్కాజిగిరి ఎన్‌ఫోర్స్‌మెంట్, డీటిఎఫ్ టీమ్‌లు రెండు కేసుల్లో 28.163 కేజీల గంజాయిని పట్టుకున్నారు. వైజాక్ ఎజెన్సీ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు రవాణ అవుతున్న గంజాయిని మల్కాజిగిరి ఆర్‌కే నగర్ ఆటోస్టాండ్ ఏరియాలో 7.163 కేజీలు, సికింద్రాబాద్ పాస్ ఫోర్ట్ ఆఫీస్ ప్రాంతంలో 21 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

పట్టుకున్న గంజాయి విలువ రూ. 10 లక్ష'లుగా ఉంటుందని అంచనా వేశారు. మల్కాజిగిరి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సీఐ కోటమ్మ సిబ్బంది కలిసి 7.163 కేజీల గంజాయిని పట్టుకొని వెస్ట్ బెంగాల్‌కు చెందిన బప్పా అనేఉ వ్యక్తిని అరెస్టు చేశారు.

మల్కాజిగిరి డీటీఎఫ్ సీఐ శంకర్ సిబ్బంది కలిసి రైల్లో వైజాక్ నుంచి హైదరాబాద్‌కు ఇద్దరు మహిళలు 21 కేజీల గంజాయిని తీసుక వచ్చారు. ఈ కేసులో హింందు రాణి, రాజమ్మల్ పంచగామ్ ఇద్దరు మ హిళలను అరెస్టు చేశారు. వీరిద్దరు తమిళనాడు మధురకైయికి చెందిన వారిగా గుర్తించారు. రెండు కేసుల్లోని ముగ్గురు నిందితులను గంజాయిని మల్కాలజిగిరి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు మల్కాజిగిరి అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్‌రావు తెలిపారు.

28 కేజీల గంజాయిని పట్టుకున్న టీమ్‌లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి, జాయింట్ కమిషనర్ అంజన్‌రావు, మల్కాజిగిరి డిప్యూటి కమిషనర్ ప్రణవీ లు అభినందించారు.

## విద్యతో పాటు విలువలను పెంపొందించుకోవాలి

**-హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**
**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు**

రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 21: విద్యతో పాటు విలువలను






పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో ఎడ్వాంటా డిగ్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థుల జీవితంలో ఒక దశ పూర్తయిందని మాత్రమే కాకుండా కొత్త బాధ్యతలు అవకాశాలకు నాంది అని తెలిపారు. డిగ్రీ పట్టా పొందిన విద్యార్థులు తమ విద్యను సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మారుతున్న టెక్నాలజీ అనుగుణంగా విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు మాట్లాడుతూ.. విద్యార్థులు అవకాశాలను సృష్టించుకునే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. డిగ్రీతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతికతపై అవగాహన, నిర్ణయాలు తీసుకుని నైపుణ్యం నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ఆదాయ పన్ను శాఖ అదనపు కమిషనర్ అనురాధ, కళాశాల డైరెక్టర్ చాందిని చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి సన్నిధికి పాదయాత్ర - అభినవ్ రెడ్డితో కలిసి నడిచిన ప్రభుత్వ విప్

మరిపెడ :మండలం పురుషోత్తమాయగూడెం నుంచి కురవిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం వరకు నూకల నరేష్ రెడ్డి తనయుడు నూకల అభినవ్ రెడ్డి చేపట్టిన మొక్కు పాదయాత్ర భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ పాదయాత్రలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ పాల్గొని అభినవ్ రెడ్డితో కలిసి నడిచారు. పెద్ద సంఖ్యలో భక్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడంతో పాదయాత్ర సందడిగా సాగింది. అనంతరం ఎమ్మెల్యే రామచంద్రు నాయక్, అభినవ్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్నేహ యూత్ అధ్యక్షుడు అభినవ్ రెడ్డిని, ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.





ఈ కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేంద్ర కుమార్, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, జిల్లా కోశాధికారి గార్లపాటి వెంకటరెడ్డి, సర్పంచులు, యూత్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ - చెన్నై బుల్లెట్ రైలు మార్గం సూర్యాపేట - కోదాడ మీదుగా ఏర్పాటు చేయాలి

కోదాడ: శంషాబాద్ చెన్నై ప్రతిపాదిత బుల్లెట్ రైలు మార్గాన్ని సూర్యాపేట - కోదాడ మీదుగా ఏర్పాటు చేయాలని కోరుతూ బుల్లెట్ రైలు, రైలు కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం కోదాడలోని రంగా థియేటర్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ - చెన్నై బుల్లెట్ రైలు కారిడార్ అత్యంత ప్రాధాన్యత కలిగినదని, కోదాడ, సూర్యాపేట ప్రాంతాలు విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న ముఖ్య వాణిజ్య కేంద్రాలని, ఇక్కడి నుంచి వేలాది మంది వ్యాపార, విద్య, వైద్య అవసరాల నిమిత్తం హైదరాబాద్, విజయవాడ, చెన్నై వెళ్తుంటారని తెలిపారు. ఈ మార్గంలో బుల్లెట్ రైలు వస్తే ఆర్థికంగా, పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని,



కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనను పరిశీలించాలని కోరారు. సేకరించిన సంతకాలను ప్రధానమంత్రి, రైల్వే మంత్రి,ముఖ్యమంత్రికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ కనగాల నారాయణ, పాలూరి సత్యనారాయణ, చింతా బాబు మాదిగ, త్రిపురశెట్టి రాజు, పోలిశెట్టి కృష్ణయ్య తదితరులు, అలాగే బీజేపీ, సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, జనసేన, ఎంఆర్పీఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ప్రతినిధులు, హమాలీ, శాలివాహన, యాదవ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేశారు.

## తొర్రూరు పట్టణంలో మతాలకు అతీతంగా వినాయక ఉత్సవాలు



తొర్రూరు: పట్టణ కేంద్రంలో యతిరాజరావు మెమోరియల్ పార్కు బజారు మహిళ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మతాలకు అతీతంగా దాతలు ముందుకు వచ్చి సాహాయాన్ని అందజేశారు. విగ్రహ దాతగా వింజమూరి సుధాకర్ శాస్త్రి, లడ్డు దాతగా మహమ్మద్ మాలిక్, స్టేజి దాతగా క్రైస్తవ మతస్తురాలు మాడుగుల పూలమ్మ కలిసి మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. ఇలానే మతాలకు అతీతంగా అధిక కార్యక్రమాలు చేపట్టాలని స్థానిక ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 7 వ వార్డు కౌన్సిలర్ మాడుగుల భవానిలత, నర్కుటి అబ్బస్వామి, పద్మ, లక్ష్మీ, దుర్గా, రేణుకా, శిరీష, నాగమ్మ, గాయత్రి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో తల్లి, ముగ్గురు పిల్లల ఆచూకీ - సిబ్బందిని అభినందించిన ఎస్సై శ్రీనివాస్

కోటగిరి మండలం యాద్గార్‌పూర్‌కు చెందిన బి. సాయిలత శుక్రవారం భర్త ప్రశాంత్‌తో కుటుంబ కలహాల నేపథ్యంలో గొడవ పడి ముగ్గురు పిల్లలు చైతన్య, చైత్ర, చైతులతో కలిసి పుట్టింటికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఎత్తొండ క్యాంప్‌లోని పుట్టింటికి చేరకపోవడంతో ఆందోళనకు



గురైన కుటుంబ సభ్యులు ఆమె తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కోటగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కోటగిరి కానిస్టేబుల్ ఆలీ, డబ్ల్యూపీసీ అనురాధ ప్రత్యేకంగా గాలింపు చేపట్టి 24 గంటల్లోనే ఏడపల్లి ప్రాంతంలో తల్లి, పిల్లల ఆచూకీ గుర్తించి సురక్షితంగా స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పిలిపించి వారికి అప్పగించారు. సకాలంలో స్పందించిన సిబ్బందిని ఎస్సై అభినందించగా, కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ



### మాజీమంత్రి రెడ్యా నాయక్, గుడిపూడి నవీన్ రావు..

మరిపెడ :మున్సిపల్ కేంద్రంలోని 5 వ వార్డులో మహా అన్న ప్రసాద కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 5 వ వార్డు కౌన్సిలర్ బోడ భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి అతిథులుగా మాజీ మంత్రివర్యులు రెడ్యానాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు హాజరయ్యారు. అనంతరం వారు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ పట్టణ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఐదవ వార్డు కౌన్సిలర్ బోడ భాస్కర్ భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. పట్టణ ప్రజలందరి సహకారంతో విజయవంతంగాముగిసింది.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు,

## హమాలీ బస్తి గణేష్ మండపాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సజ్జనార్



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 21 ( 95 న్యూస్ )**

సికింద్రాబాద్ హమాలీ బస్తి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ సజ్జనార్ ఈరోజు హమాలీ బస్తిలోని దర్గా సమీపంలో హిందూ సామ్రాట్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక గణేష్ మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎం. సందీప్, దినేష్, ఎం. పవన్, మూర్తి, ఎం. యాదగిరి, కె. సత్యనారాయణ, శుభాష్, రవి, ఎం. కేశి, ఎం. నిర్మల, విజయమ్మ, చందనతో పాటు బస్తి వాసులు దుర్గ, అరుణ, శ్యామ్, సంపత్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు

**•భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమం.**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూవిఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టిన ప్రతి కార్యం ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా ఆశీర్వదించాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు.గత ఏడు రోజులుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో

## మండల స్థాయి ఉత్తమ పీఈటీగా ఝాన్సీరాణి ఎంపిక



చిలుకూరు మండల స్థాయిలో ఉత్తమ పీఈటీ (క్రాఫ్ట్ టీచర్)గా ఝాన్సీరాణి మేడం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చిలుకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈఓ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, విద్యా, సాంస్కృతిక ఇతర కార్యక్రమాల్లో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి మండల స్థాయి ఉత్తమ పీఈటీగా ఎంపిక చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంఈఓ ఝాన్సీరాణిని అభినందిస్తూ, భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యున్నతికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఉత్తమ పీఈటీగా ఎంపికైన ఝాన్సీరాణికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, సహచరులు అభినందనలు తెలిపారు.

## రామాపురం రామాలయం వీధిలో గణేష్ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో సోమవారం రామాలయం వీధిలో శ్రీ



సీతారాముల కళ్యాణ మండపం దగ్గర ఉన్న గణేష్ విగ్రహం వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి సందర్భంగా మహానదాన కార్యక్రమం జయప్రదంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు దాతలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా బుర్ర మహేందర్ యాదవ్

వలిగొండ :కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా బుర్ర మహేందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆలేరులో జరిగిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ లో వలిగొండ మండలం ఎం.తుర్కపల్లి గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ యాదవ్ ను ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బుర్ర మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. గతంలో కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేశానని, ఇప్పుడు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తనపై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. జిల్లాలో కబడ్డీ క్రీడ అభివృద్ధికి, యువ క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభ చాటిన విద్యార్థులు



**జిల్లా స్థాయికి ఎంపికైన గురుకుల బాలికలు.**

:నడిగూడెం కోదాడ నియోజకవర్గ స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలు సోమవారం మునగాల మండల కేంద్రంలో నిర్వహించారు. 8 మండలాలకు చెందిన క్రీడాకారులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల బాలికలు పలు క్రీడల్లో ప్రతిభను చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 విభాగంలో కబడ్డీ పోటీలో బాలికలు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. షారోనిపుష్ప, అవంతిక అండర్ 17 విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో విగ్నేశ్వరి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన బాలికలను నిర్వాహకులు అభినందించారు. అదేవిధంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి ఉపాధ్యాయులు విజేతలనుఅభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాలికలు క్రీడల్లో రాణించేందుకు కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ సుశీలను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

# రామెన్ రాజధానిలో భారత్ తొలి మ్యాచ్.. ‘సానో’ మ్యాచ్ ముచ్చట్లు



**భారత - జపాన్ మధ్య తొలి టీ20 మ్యాచ్ ఈ నెల 22న జరగబోతోంది. రామెన్ రాజధానిగా పేరున్న సానోలో ఈ పోటీ నిర్వహిస్తున్నారు. 75 ఏళ్ల భారత్ - జపాన్ స్నేహానికి గుర్తుగా ఈ మ్యాచ్ ఉండనుంది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతం గురించి, మైదానం గురించి కొన్ని వివరాలు చూద్దాం.**

సానో గురించి మాట్లాడుకుంటే తొలుత గుర్తొచ్చేది రామెన్. జపాన్‌లో ఈ తరహా నూడుల్స్ ఫేమస్. అందులోనూ సానోలో ఇంకా ఎక్కువ. అందుకే ఈ ప్రాంతాన్ని ‘రామెన్ రాజధాని’ అంటారు. జపాన్ మొత్తంలో చూసుకుంటే ఇక్కడ ఉన్నన్ని రామెన్ దుకాణాలు ఇంకే ప్రాంతంలోనూ లేవు. బేస్‌బాల్‌ని బాగా ఇష్టపడే జపాన్‌లో ఈ ప్రాంతం వారికి క్రికెట్ (ఙ్ఖుజుఖుఅ జతీఅఎ్ఎవ్) అన్నా కూడా ఇష్టం.

మైదానంలో వేల సంఖ్యలో అభిమానులను చూసిన అలవాటున్న మనకు మంగళవారం నాడు షాకింగ్ దృశ్యాలు కనిపించొచ్చు. ఎందుకంటే ఇక్కడ ఉన్న మూడు శాశ్వత స్టాండ్స్‌లో 500 మందే కూర్చోవచ్చు. అయితే, ఈ మ్యాచ్ కోసం సుమారు 2000 మంది కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. మంగళవారం జపాన్‌లో సెలవు రోజు కావడం, భారత్‌తో మ్యాచ్ జరగనుండటంతో ఎక్కువమంది ప్రేక్షకులు వస్తారని నిర్వాహకులు లెక్కలేస్తున్నారు.

ఈ మైదానంలో ఉన్న వసతులు వింటే ఆశ్చర్యపోతారు. ఎందుకంటే మ్యాచ్ ఆడటానికి వచ్చే ఆటగాళ్లకు ఇక్కడ శాశ్వత షవర్లు లేవు. అయతే జపాన్ క్రికెట్ అసోసియేషన్ కొన్ని తాత్కాలిక ఏర్పాట్లు చేసింది.

సానో లాంటి చిన్న నగరంలో మ్యాచ్ జరగడానికి కారణం.. అక్కడి బంకమట్టి. ఏడాదిన్నర క్రితం జపాన్ క్రికెట్ గ్రౌండ్ మేనేజర్ మహేష్ బొపాగే.. నగోయాలో జరగబోయే ఆసియా క్రీడల ఏర్పాట్ల కోసం బంకమట్టి కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ఈ క్రమంలో సానోలో వారికి కావాల్సిన మట్టి లభించింది.

ఈ క్రమంలోనే జపాన్ క్రికెట్ సంఘానికి.. సానోలో ఓ పెద్ద టీమ్‌తో క్రికెట్ మ్యాచ్ జరిగితే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. ఐసీసీ వార్షిక సమావేశంలో ఆ విషయాన్ని ప్రస్తావించారు. ఆ ఆలోచనకు భారతదేశం ఓకే చెప్పింది. దాంతో మన టీమ్ అక్కడ ఆడనుంది.

సానో మైదానానికి ఓ మస్కట్ కూడా ఉంది. దాని పేరు సానోమరు. రామెన్ బౌల్‌ను టోపీగా పెట్టుకుని ఉన్నట్లుగా ఆ మస్కట్‌ను రూపొందించారు. దీనిని మైదానానికి సమీపంలోని టనుమా స్టేషన్‌లో ఏర్పాటు చేశారు.

ఈ మైదానంలో బౌండరీలు చిన్నగా ఉంటాయి. ఒక్కో వైపు వికెట్ల నుంచి బౌండరీకి దూరం గరిష్ఠంగా 55 మీటర్లు. దీంతో మంగళవారం నాడు ఇక్కడ సిక్స్‌ల వరద ఉండబోతోంది.

ఈ మ్యాచ్ భారతదేశ కాలమానం ప్రకారం 22న ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుంది. అయితే మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది అని చెబుతున్నారు.

ఈ మైదానంలో అత్యధిక స్కోరు 253/4 (జపాన్).

అత్యల్ప స్కోరు 12 ఆలౌట్ (మంగోలియా).

ఇప్పటివరకు ఈ మైదానంలో 59 టీ20లు జరగ్గా.. తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు 33సార్లు, రెండోసారి బ్యాటింగ్‌కి దిగిన టీమ్ 25సార్లు నెగ్గింది. ఈ లెక్కన టాస్ గెలిచిన టీమ్ ఫస్ట్ బ్యాటింగ్‌కే మొగ్గుచూపుతుంది.



## రగొట్టిన గ్రీష్మ..

### రాయలసీమ జెన్ స్టార్స్ విజయం



మంగళగిరి: డబ్ల్యూఏపీల్‌లో భాగంగా వైజాగ్ ఫైర్ బర్డ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయలసీమ జెన్ స్టార్స్ 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. 175 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన.. వైజాగ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 152 పరుగులకే పరిమితమైంది. పుష్పలత (48), హాసిని చౌదరి (35) రన్స్ చేశారు. రాయలసీమ బౌలర్లలో పద్మజ, అనూష, ధాత్రి తలో 2 వికెట్లు తీశారు. పావని ఒక వికెట్ పడగొట్టింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన రాయలసీమ.. నిర్ణీత 20 ఓవర్లలో 174/7 పరుగులు చేసింది. గ్రీష్మ సైనీ రెడ్డి 70 (38 బంతుల్లో) పరుగులు చేసి అదరగొట్టింది. పద్మజ (39), పావని (31) రన్స్ చేశారు. వైజాగ్ బౌలర్లలో శర్వాణి, రిషిక కృష్ణన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. సాయి తన్మయి, హాసిని చౌదరి తలో వికెట్ తీశారు.

## రోహిత్ శర్మకు ‘అగార్కర్’ లైన్ క్లియర్.. మరి ఫిట్‌నెస్?: వేచి చూసే ధోరణిలో బీసీసీఐ



వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ ఆడతాడా? కొంతకాలంగా ఈ ప్రశ్నపై ఎన్నో అంచనాలు, విశ్లేషణలు వినిపిస్తూనే ఉన్నాయి. అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి రోహిత్ ను ఆడించే ఉద్దేశం లేదని గతంలో వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా అజిత్ అగార్కర్ (ూాయఙ్ ూాఫ్ఘుతీఎ్ఘుతీ) దిగిపోవడం ఖాయమేనని తెలుస్తోంది. దీంతో రోహిత్‌ను వన్డేల్లో కొనసాగించడానికి లైన్ క్లియరైనట్లేనని అంతా భావిస్తున్నారు. అయితే, బీసీసీఐ మాత్రం ఈ విషయంలో ఇంకా వేచి చూసే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. రోహిత్ ఫిట్‌నెస్ పై ఇంకా సందేహాలు ఉండటమే ఇందుకు కారణంగా కన్పిస్తోంది.

వచ్చే ప్రపంచకప్ టోర్నీకి రోహిత్ స్థానంలో యశస్వి జైస్వాల్‌ను తీసుకోవాలని అగార్కర్ కమిటీ భావించింది. అయితే, బీసీసీఐ ఇందుకు విముఖత వ్యక్తం చేసింది. వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌కు అతడిని ఎంపిక చేసింది. మరోవైపు, రిటైర్మెంట్ ప్రచారం వేళ.. లార్డ్స్‌లో 138 పరుగుల ప్రదర్శన చేసి రోహిత్ సెలక్టర్లకు సవాల్ విసిరాడు. దీంతో అతడిని వరల్డ్ కప్ వరకు కొనసాగించేందుకే బోర్డు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. కాకపోతే రోహిత్ ఫిట్‌నెస్ విషయంలోనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

అతడి నిష్క్రమణ వెనుక..

39 ఏళ్ల హిట్‌మ్యాన్ గత ఐపీఎల్ సీజన్‌లో గాయం కారణంగా వరుసగా నాలుగు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఇక, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లు, ఒత్తిడి లేని మ్యాచుల్లోనే అతడు అదరగొడుతున్నాడనే అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియా సిరీస్ కోల్పోయిన తర్వాతే.. ఆ రెండు జట్లపై రోహిత్ సెంచరీలు చేయడం గమనార్హం. ఈ పరిణామాల నేపథ్యంలో వరల్డ్ కప్ టోర్నీకి తాను అందుబాటులో, ఫిట్‌గా ఉండగలనని నిరూపించుకోవాల్సిన బాధ్యత రోహిత్‌పైనే ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ, ప్రపంచకప్ ముందు రోహిత్ ఫిట్‌నెస్ దెబ్బతింటే.. అప్పటికప్పుడు జైస్వాల్‌ను సిద్ధం చేయడం కష్టమవుతుందనే వాదనలూ ఉన్నాయి. అందుకే, ఇప్పటి నుంచే జైస్వాల్‌ను వన్డేల్లో ఆడించాలని క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## ఫైనల్‌కు వెళ్లకుండా సుచికను అడ్డుకున్న ‘700 గ్రాములు’..



తొలిసారి ఆసియా క్రీడల్లో ప్రవేశపెట్టిన మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ విభాగంలో భారత అథ్లెట్ సుచిక తరియల్ కాంస్యం దక్కించుకుంది. అయితే, సెమీస్‌లో అద్భుతంగా పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు. ఇక్కడ ‘బరువు’ రూల్ వల్లే ఆమె ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. మహిళల-60 కేజీల విభాగంలో సింగపూర్‌కు చెందిన హుయ్ హూన్ టియోతో సుచిక తలపడింది.

అదే వ్యత్యాసం..

విజయం కోసం సుచిక - టియో చివరి వరకూ తమ నైపుణ్యాలతో పోరాడారు. నిర్దిష్ట సమయం వరకూ ఇద్దరి స్కోర్లు సమంగా నిలిచినా.. టియో ఆధిపత్యం ప్రదర్శించిందని ముగ్గురు రిఫరీలు భావించారు. దీంతో ఆమెను విజేతగా ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. ఈ ఫలితంపై భారత బృందం అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో 10 మంది అధికారులు రివ్యూ చేసి మ్యాచ్ డ్రా అయినట్లు ప్రకటించారు. ఇది కూడా సుచికకు కలిసిరాలేదు. మ్యాచ్ టై కావడంతో.. ఆసియా ఎంఎంఏ నిబంధనల ప్రకారం ‘బరువు’ను ప్రామాణికంగా తీసుకొని సింగపూర్ అథ్లెట్ టియోను విజేతగా నిర్ణయించారు. పోటీలకు ముందు ఉదయం ప్రతి అథ్లెట్ బరువును చెక్ చేస్తారు. సుచిక కంటే టియో 700 గ్రాములు తక్కువగా ఉంది. దీంతో ఆమె ఫైనల్‌కు చేరుకోగా.. భారత క్రీడాకారిణి సెమీస్‌లో ఓటమితో కాంస్యంతోనే సరిపెట్టుకొంది. ఫైనల్‌కు చేరి ఉంటే కనీసం రజతం దక్కించుకునే అవకాశం ఉండేది.

12 ఏళ్ల వయసులో వేధింపులు.. 24 ఏళ్ల తర్వాత చరిత్ర పుటల్లోకి: ఎవరీ సుచిక తరియల్

రూల్స్ ఏం చెబుతున్నాయంటే?

అదనపు సమయంలోనూ మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రా లేదా టై అయితే విన్నర్‌ను నిర్ణయించేందుకు కొన్ని ప్రమాణాలను పాటిస్తారు.

తొలుత అథ్లెట్లు ఏమైనా వార్నింగ్‌లను అందుకున్నారా? అని చెక్ చేస్తారు. వార్నింగ్ ఒకరికి వచ్చి.. మరొకరికి రాకపోతే వారినే విజేతగా ప్రకటిస్తారు. ఒకవేళ వార్నింగ్‌లు కూడా సమంగా ఉంటే అడ్వైస్‌లను లెక్కిస్తారు.

అవన్నీ సమంగా ఉండటం లేదా ఎవరికీ రాకపోతే కీలకమైన ‘బరువు’ను చూస్తారు. పోటీరోజు ఉదయం ఎంత బరువు ఉన్నారనేది నమోదు చేస్తారు. తక్కువ బరువు ఉన్న అథ్లెట్ విజేత అవుతారు.

ఒకవేళ ఉదయం బరువు కూడా సమంగా ఉంటే.. అప్పుడు మ్యాచ్ ముగిసిన తర్వాత ఉన్న బరువుతో పోలుస్తారు. అది కూడా ఒకేలా ఉంటే.. ముగ్గురు సైడ్ రిఫరీలు ఫ్లాగ్ నిర్ణయం ద్వారా విజేతను తేలుస్తారు. ఆయా రిఫరీల విచక్షణపై ఇది ఆధారపడి ఉంటుంది.

సుచిక విషయంలో మాత్రం ఉదయం బరువు కాస్త ఎక్కువగా ఉండటంతో ఆమె ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.

త్రినేత్ర తెలంగాణ న్యూస్

మంగళవారం సెప్టెంబర్ 22,2026

www.trinetnews.com

# లాభాల్లో ముగిసిన సూచీలు..

## సెన్సెక్స్ 500+

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించాయి . అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, ప్రపంచ బాండ్ల రాబడులు బలహీనపడటం మార్కెట్ల సెంటిమెంట్‌ను బలపరిచింది. దేశీయ ఈక్విటీ షేర్లలో విదేశీ పెట్టుబడుల ప్రవాహం కొనసాగడమూ కలిసొచ్చింది. దీంతో సూచీలు లాభాల్లో ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 74,535.18 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,294.96) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా సూచీ లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో ఓ దశలో 700 పాయింట్ల వరకు ఎగబాకిన సూచీ.. చివరికి 564.03 పాయింట్ల లాభంతో 74,858.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 67.90 పాయింట్లు పెరిగి 23,414.30 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.80గా ఉంది.

సింగపూర్ ఎయిర్‌లైన్స్ టాప్.. ఎయిరిండియా, ఇండిగో స్థానమెంత?

సెన్సెక్స్30లో భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు మాత్రమే నష్టాలను చవిచూశాయి. మిగతా కంపెనీల షేర్లన్నీ లాభాలను ఆర్జించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 101.36 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్స్ ధర 4,350.74 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# యూపీఐ ఇంకొంత కాలం ఫ్రీగా అందించాల్సింది:



: యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్‌విధించడంపై తాజాగా నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్ స్పందించారు. కేంద్రం ఇంకొన్నాళ్లు ఉచితంగా యూపీఐ లావాదేవీలను కొనసాగించాలని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

'రూ.2 వేలకు మించి చేసే యూపీఐ లావాదేవీలపై వ్యాపారులకు ఎండీఆర్ ఛార్జీలు విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యూపీఐ నిర్వహణకు ఏటా చెల్లించే రూ.20వేల కోట్ల ఖర్చు కంటే.. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వల్ల కలిగే ప్రయోజనాలే ఎక్కువ. ప్రస్తుతం చలామణీలో ఉన్న నగదు వినియోగం కొంత తగ్గే వరకైనా.. యూపీఐను ఉచితంగా అందించాలి. చిన్న వర్తకులు, వ్యాపారులపై 0.4 శాతం ఛార్జీలు విధించడం వల్ల మళ్లీ నగదు వైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి' అని పేర్కొన్నారు.

## 20 వేలకే 3డి కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లేతో లావా కొత్త స్మార్ట్‌ఫోన్



మెమొరీ చిప్‌లు ప్రియం కావడంతో స్మార్ట్‌ఫోన్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఎంట్రీ లెవల్ ఫీచర్లు కలిగిన స్మార్ట్‌ఫోన్లకు కూడా రూ.15వేల వరకు పెట్టాల్సి వస్తోంది. రూ.30 వేలు బడ్జెట్ పెట్టినా ఎల్‌సీడీ డిస్‌ప్లే కలిగిన ఫోన్లే దిక్కు. ఈ పరిస్థితుల్లో దేశీయ స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ లావాబడ్జెట్ ధరలో విరాట్ కర్వ్ 5జీ పేరిట కొత్త స్మార్ట్‌ఫోన్ ను లాంచ్ చేసింది. 3డీ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లేతో దీన్ని తీసుకొచ్చింది.

లావా విరాట్ కర్వ్ 5జీ స్మార్ట్‌ఫోన్ ఆండ్రాయిడ్ 16పై పనిచేస్తుంది. రెండేళ్లపాటు మేజర్ ఓఎస్ అప్‌డేట్స్, మూడేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ చెబుతోంది. ఇందులో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ౦ 3డీ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120 ఎఓ రిఫ్రెష్ రేటు ఉంది. 1100 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తుంది. వెనుక వైపు మినీ డిస్‌ప్లే కూడా ఇచ్చారు. దీని సాయంతో వాల్యూమ్ లెవల్, బ్యాటరీ పర్సంటేజీ, టైమ్, నోటిఫికేషన్లు వంటివి చూసుకోవచ్చు.

ఈ స్మార్ట్‌ఫోన్‌లో మీడియాటెక్ డైమెన్‌సిటీ 7100 ప్రాసెసర్ అమర్చారు. 6జీబీ ర్యామ్‌తో వస్తున్న ఈ స్మార్ట్‌ఫోన్‌లో 6జీబీ వర్చువల్ ర్యామ్ సదుపాయం కూడా ఉంది. 50 ఎంపీ ప్రధాన కెమెరా, సెల్ఫీల కోసం 13 ఎంపీ కెమెరా ఇచ్చారు. ఐఆర్ బ్లాస్టర్ కూడా ఉంది. ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఫేస్ అన్‌లాక్ వంటి సదుపాయాలు ఉన్నాయి. 6000 ఎంఏహెచ్ బ్యాటరీ 45ఔ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. బాక్సుతో పాటు 33ఔ ఫాస్ట్ ఛార్జర్‌ను అందిస్తున్నారు.

ధర విషయానికొస్తే.. ఇది కేవలం సింగిల్ వేరియంట్‌లో లభిస్తుంది. 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీ కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ ధరను కంపెనీ రూ.23,999గా కంపెనీ నిర్ణయించింది. బ్యాంక్ ఆఫర్‌తో రూ.19,999కు కొనుగోలు చేయొచ్చని కంపెనీ చెబుతోంది. ఎల్లోరా స్లేట్, హెరిటేజ్ ఇండిగో, మాక్రానా ఐవరీ రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్‌లో సెప్టెంబర్ 28 నుంచి విక్రయానికి రానుంది.

# సిమ్ దుర్వినియోగం చేస్తే 3 ఏళ్ల జైలు, 50 లక్షలు జరిమానా



నకిలీ లేదా ఇతరుల గుర్తింపు పత్రాలతో సిమ్ కార్డులు తీసుకోవడం చట్టరీత్యా నేరమని టెలికాం విభాగం స్పష్టంచేసింది. సిమ్ కార్డులు, ఫోన్ల ×బీఆ× నంబర్లను ట్యాంపరింగ్ చేయడం టెలికమ్యూనికేషన్స్ చట్టం-2023 ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని హెచ్చరించింది. ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడితే గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధించే అవకాశముందని పేర్కొంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్ వద్ద ఇటీవల 25 సిమ్ కార్డులను డాట్ గుర్తించింది. పౌరుల సమాచారం లేకుండా వారి ధ్రువపత్రాలతో అక్రమంగా ఈ సిమ్‌కార్డులను యాక్టివేట్ చేసినట్లు దర్యాప్తులో తేలింది. వెంటనే సదరు ఏజెంట్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడంతో పాటు అనుమానాస్పద నంబర్లను రీ-వెరిఫికేషన్ చేసి డీయాక్టివేట్ చేసింది. ఈ నేపథ్యంలో సిమ్ కార్డు వినియోగం పట్ల పౌరులకు డాట్ అడ్వైజరీ జారీ చేసింది.

డాట్ కీలక సూచనలు

తమ పేరిట ఉన్న సిమ్ కార్డులను ఇతరులకు అద్దెకు ఇవ్వడం, బదిలీ చేయడం లేదా విక్రయించకూడదు. ఆ నంబర్లతో సైబర్ నేరాలు జరిగితే సబ్‌స్క్రైబర్‌పై చట్టపరమైన చర్యలుంటాయి.

నకిలీ పత్రాలు, మోసపూరిత విధానాల ద్వారా సిమ్‌లు పొందకూడదు.

కాలింగ్ లైన్ ఐడెంటిటీని మార్చే యాప్‌లు, వెబ్‌సైట్లు ఉపయోగించకూడదు.

ట్యాంపరింగ్ చేసిన ఐఎంఈఐలు ఉండే మోడెమ్‌లు, సిమ్ బాక్స్‌లు వంటి పరికరాలను ఉపయోగించడం లేదా అసెంబుల్ చేయడం నిషిద్ధం

కనెక్షన్లు తెలుసుకోండి..

తమకు తెలీకుండానే జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పౌరులకు డాట్ సూచించింది. సంచార్ సాథీ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా తమ గుర్తింపుతో ఉన్న అన్ని మొబైల్ నంబర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని సూచించింది. తెలియని లేదా అవసరం లేని నంబర్లను బ్లాక్ చేయడానికీ ఈ పోర్టల్‌ను వినియోగించుకోవచ్చని సూచించింది. మీ మొబైల్ హ్యాండ్‌సెట్ ప్రామాణికతను ధ్రువీకరించుకోవడానికి అదే వెబ్‌సైట్‌లో 'జెన్యూన్‌నెస్ ఆఫ్ మొబైల్ హ్యాండ్‌సెట్' సదుపాయం ఉపయోగపడుతుందని తెలిపింది.

# NSE ఐపీఓ చివరి రోజు 5.67 రెట్ల సబ్‌స్క్రిప్షన్

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగిసింది . సోమవారం చివరి రోజు నాటికి మొత్తం 5.68 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. బీఎస్ఈ డేటా ప్రకారం.. మొత్తం 8.86 కోట్లు షేర్లకు గానూ 50.21 కోట్లు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్వెస్టర్ బయ్యర్ల నుంచి అధిక డిమాండ్ వచ్చింది. ఎన్ఎస్ఈ రూ.22,569 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో దేశంలోనే రెండో అతిపెద్ద ఐపీఓగా వచ్చింది. సెప్టెంబర్ 17న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై.. నేటితో (సెప్టెంబర్ 21న) ముగిసింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 6.54 రెట్ల సబ్‌స్క్రిప్షన్ నమోదుచేసింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా నుంచి 1.31 రెట్ల సబ్‌స్క్రిప్షన్ మాత్రమే అందుకుంది. ఎక్కువగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల నుంచి 12.68 రెట్ల సబ్‌స్క్రిప్షన్ నమోదుచేసింది. సెప్టెంబర్ 23న డీమ్యాట్ ఖాతాల్లో షేర్ల కేటాయింపులు ఉంటాయి. సెప్టెంబర్ 24న కంపెనీ షేర్లు బీఎస్ఈలో లిస్ట్ కానున్నాయి.




# సింగపూర్ ఎయిర్‌లైన్స్ టాప్..

## ఎయిరిండియా, ఇండిగో స్థానమెంత?



ప్రపంచంలోనే అత్యుత్తమ విమానయాన సంస్థగా సింగపూర్ ఎయిర్‌లైన్స్ అగ్రస్థానంలో నిలిచింది. ఖతార్ ఎయిర్‌వేస్, కాథే పసిఫిక్ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఈ మేరకు స్కైట్రాక్స్ వార్షిక జాబితాను విడుదల చేసింది. భారత్‌కు చెందిన ఎయిరిండియా సంస్థ 57వ స్థానంలో నిలవగా.. ఇండిగో 61వ స్థానం సాధించింది. 2025 సెప్టెంబర్ 25 నుంచి 2026 ఆగస్టు మధ్య 300 విమానయాన సంస్థలకు సంబంధించి ప్రయాణికుల నుంచి స్వీకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను స్కైట్రాక్స్ రూపొందించింది.

2025లో రెండో స్థానంలో ఉన్న సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఈ సారి అగ్రస్థానానికి చేరుకోవడం విశేషం. అదే సమయంలో ఖతార్ ఎయిర్‌వేస్ మొదటి స్థానం నుంచి రెండో స్థానానికి పడిపోయింది. కాథే పసిఫిక్ మాత్రం తన స్థానాన్ని నిలుపుకొంది. భారత్ తరఫున ఎయిరిండియా 57వ స్థానంలో నిలిచింది. 2025తో పోలిస్తే 25 స్థానాలను మెరుగుపరుచుకుంది. ఇండిగో గతేడాదితో పోలిస్తే 22 స్థానాలు కోల్పోయి 61వ స్థానానికి దిగజారింది.

భారత్, దక్షిణాసియా ప్రాంతీయ ర్యాంకింగ్స్‌నూ స్కైట్రాక్స్ ప్రకటించింది. ఇందులో ఎయిరిండియా, ఇండిగో ఒకట్రెండు స్థానాల్లో నిలిచాయి. ఆకాశ ఎయిర్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్, స్పైస్‌జెట్, బియాండ్, బిమన్ బంగ్లాదేశ్ ఎయిర్‌లైన్స్, పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్, మాల్దీవియన్ విమాన సంస్థలు టాప్-10 స్థానాల్లో ఉన్నాయి. భారత్‌కు చెందిన ఎయిరిండియా, ఇండిగో మాత్రమే గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నాయి. ఆకాశ ఎయిర్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్‌కు గ్లోబల్ టాప్-100లో చోటు దక్కలేదు.

# ‘ది ప్యారడైజ్’ సెన్సార్ పూర్తి.. రన్‌టైమ్ ఇదే.. 21 మార్పులు చేర్పులు..



శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని హీరోగా తెరకెక్కిన చిత్రం ‘ది ప్యారడైజ్’. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా సెన్సార్ పనులు పూర్తయ్యాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ‘ఏ’ సర్టిఫికెట్ ఇచ్చింది . ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ దర్శకుడు పోస్టర్ పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నాని దీనికి ‘ఏ’ సెన్సార్ వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. దీని వల్ల పిల్లలు, కుటుంబ ప్రేక్షకులు థియేటర్‌లకు రాలేని మాట వాస్తవమే అయినప్పటికీ.. త్వరలోనే తన నుంచి కుటుంబ కథా చిత్రాలు వస్తాయని చెప్పారు. ఒక నటుడిగా అన్ని రకాల జానర్లను ప్రయత్నించాలని నాని అన్నారు. ఇక ఈ సినిమా 2 గంటలా 54 నిమిషాల 4 సెకన్ల నిడివితో రానుంది. మొత్తం 21 మార్పులు చేర్పులను సీబీఎఫ్‌సీ సూచించింది. ఇందులో ఎక్కువగా వైలెన్స్‌కు సంబంధించిన సన్నివేశాలు ఉండటం గమనార్హం.ఇక్కడి నుంచి నా ప్రణాళిక అదే..: నాని సెప్టెంబర్ 24న విడుదల కానున్న ఈ సినిమాకు టికెట్స్ ధరలు పెంచుతూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖాగోయల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 23న ప్రత్యేక ప్రదర్శనకు కూడా అనుమతిచ్చిన హోంశాఖ.. స్పెషల్ ప్రీమియర్ ధరను రూ.500 (జీఎస్టీతో కలిపి)గా నిర్ణయించారు. సింగిల్ స్క్రీన్‌లో సెప్టెంబరు 24 నుంచి 27 వరకూ ప్రస్తుతం ఉన్న టికెట్ ధరకు అదనంగా రూ.48 (జీఎస్టీతో కలిపి); సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 3 వరకూ రూ.23 (జీఎస్టీతో కలిపి).. ఇక మల్టీప్లెక్స్‌లో వరుసగా అదే తేదీల్లో రూ.94, (జీఎస్టీతో కలిపి) రూ.45 (జీఎస్టీతో కలిపి) పెంచుకునేందుకు వెసులుబాటు ఇచ్చింది.

## సమాజంలో విడాకులు పెరగడానికి కారణమిదే: కాజల్ అగర్వాల్

మారుతున్న అనుబంధాలు, పెరుగుతోన్న విడాకుల కేసులపై సినీ నటి కాజల్ అగర్వాల్ స్పందించారు. మనుషుల మధ్య అనుబంధాలపై సోషల్ మీడియా ప్రభావం చూపుతోందని ఆమె అభిప్రాయపడ్డారు. ఫోన్‌ల కారణంగా దంపతుల మధ్య ప్రత్యక్ష సంభాషణలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెస్టరంట్లు, డిన్నర్ డేట్‌లకు వెళ్లినప్పుడు కూడా చాలా మంది.. ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండా ఫోన్లకే పరిమితమవుతున్నారన్నారు. అర్థవంతమైన మాటలు, ఒకరికొకరు సమయం కేటాయించుకోవడం తగ్గిపోవడం వల్లే బంధాల్లో దూరాలు పెరుగుతున్నాయని అన్నారు.“నేను, నా భర్త ఖాళీ సమయాన్ని చాలా గౌరవిస్తాం. ప్రతివారం క్రమం తప్పకుండా డిన్నర్‌కు వెళ్తాం. ఫోన్లను పక్కనపెట్టి ప్రశాంతంగా మాట్లాడుకుంటాం” అని కాజల్ చెప్పారు. సోషల్ మీడియా వ్యామోహం నుంచి బయటపడి భాగస్వామితో.. సమయాన్ని గడపడం అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇక సినిమాల విషయానికొస్తే.. కాజల్ అగర్వాల్ ఇటీవల ‘ది ఇండియా స్టోరీ’తో పలకరించారు. ప్రస్తుతం ఈ సినిమా జియోహాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.






# ‘అవతార్’తో ‘రాకా’ పోలిక.. క్లారిటీ ఇచ్చిన అల్లు అర్జున్ మేనేజర్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ , కోలీవుడ్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రం ‘రాకా’ . అంతర్జాతీయ స్టూడియోల భాగస్వామ్యంతో అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అయితే, ఈ సినిమాలోని విజువల్స్ హాలీవుడ్ సెన్సేషన్ మూవీ ‘అవతార్’ను మించిపోతాయంటూ దర్శకుడు శిబి చక్రవర్తి ఇటీవల ప్రశంసించారు. దీంతో ఈ పోలికలపై నెట్టింట చర్చ మొదలైంది. తాజాగా ఈ ప్రచారంపై అల్లు అర్జున్ మేనేజర్ శరత్ చంద్ర నాయుడు స్పందించారు.“ప్రమోషన్స్‌లో మరీ హడావుడి చేయొద్దని, ‘అవతార్’ లాంటి గొప్ప చిత్రాలతో మన సినిమాను పోల్చడం వల్ల భవిష్యత్తులో నష్టం జరుగుతుందని ఓ అభిమాని సోషల్ మీడియా వేదికగా కోరారు. దీనికి బదులిచ్చిన శరత్.. “మీ సూచనకు ధన్యవాదాలు. ‘గ్లోబల్ ట్రయంఫ్’ అనే పదాన్ని ఓ ప్రత్యేక కారణంతోనే వాడాం. ఆ విషయం త్వరలోనే మీ అందరికీ తెలుస్తుంది. ఒక్క విషయం మాత్రం స్పష్టం చేస్తున్నాం.. ‘రాకా’ చిత్ర బృందం ఎప్పుడూ ఈ సినిమాను ఇతర గొప్ప సినిమాలతో పోల్చలేదు. కథపై మాకు పూర్తి నమ్మకం ఉంది. కంటెంటే మాట్లాడుతుంది” అని క్లారిటీ ఇచ్చారు.భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ‘రాకా’.. మూడు విభిన్న కాలాల నేపథ్యంలో సాగుతుందని సమాచారం. ఇందులో కొత్త రకం ప్రాణులు, వింత క్రూర జంతువులు కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ భామ దీపికా పదుకొణె నటిస్తున్నారు. అలాగే రష్మిక మందన్నా, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, ఐశ్వర్య లక్ష్మి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు.



## హీరోయిన్‌ల ప్రమోషన్ ఖర్చు.. తొలిరోజు వసూళ్ల కంటే ఎక్కువ: అమీషా పటేల్

ఇండస్ట్రీలో నటీనటుల సినిమా ప్రచార ఖర్చులపై నటి అమీషా పటేల్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే అమీషా తాజాగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ విషయాన్ని ప్రస్తావించారు. “చాలా మంది హీరోయిన్లు వారి స్థాయిని అంగీకరించలేరు. స్టార్‌డమ్‌పై భ్రమల్లో బతుకుతున్నారు. ప్రమోషన్ల సమయంలో నిర్మాతల ఖర్చుతో వారు చేసే హంగామా… ఆ సినిమా మొదటి రోజు బాక్సాఫీస్ కలెక్షన్ల కంటే ఎక్కువగా ఉంటుంది. వాళ్లు నిజజీవితంలోనూ అలానే విలాసవంతమైన జీవితాన్ని గడపాలని ఆశిస్తున్నా” అని అమీషా వ్యంగ్యంగా అన్నారు. అయితే ఆమె నేరుగా ఎవరి పేరును ప్రస్తావించలేదు.ఇక సినిమాల ఎంపిక గురించి మాట్లాడుతూ.. రొటీన్‌గా ఉండే సినిమాలు చేసుకుంటూ వెళ్లే బదులు.. ఒక్కసారైనా ‘గదర్’ లాంటి సినిమా చేసినా చాలన్నారు. బాక్సాఫీస్ వద్ద మళ్లీ అలాంటి మంచి సినిమాలు త్వరలోనే ప్రభంజనం సృష్టిస్తాయని తెలిపారు.

# సోదరి అంబిక, సోదరుడిపై నటి రాధ ఫిర్యాదు



ప్రముఖ సీనియర్ నటి రాధ తన సోదరి, నటి అంబిక పై సంచలన ఆరోపణలు చేశారు. తన గదిలో సంతకం చేసి ఉంచిన ఖాళీ చెక్కులను దొంగిలించి, సుమారు రూ.50 కోట్లను కాజేసేందుకు అంబిక, సోదరుడు మల్లికార్జున్ (అర్జున్) ప్రయత్నించారని ఆమె చెన్నై పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.చెన్నైలోని వలసరవాక్కంలో ఉన్న ఇంట్లో రాధ నివాసం ఉంటున్నారు. వ్యాపార, వ్యక్తిగత పనుల నిమిత్తం ఆమె తరచూ ఇతర నగరాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో వ్యాపార అవసరాలు, సిబ్బంది జీతాల కోసం ఐదారు సంతకం చేసిన ఖాళీ చెక్కులను తన గదిలో ఉంచారు. అదే ఇంట్లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండే అంబికకు ఆ గదిలోకి వెళ్లే అవకాశం ఉంది. ఈ చనువుతోనే ఆమె అనుమతి లేకుండా గదిలోకి వెళ్లి ఆ చెక్కులను తీసుకున్నట్లు రాధ ఆరోపించారు.రాధకు చెందిన పోరూరులోని ‘ఏఆర్ఎస్ గార్డెన్ స్టూడియో’ పేరును ఈ ఏడాది జనవరిలో ‘ఆర్.ఆర్. గార్డెన్’గా మార్చారు. దీంతో పాత చెక్కులు చెల్లవని, కొత్త చెక్ బుక్ వాడుతున్నట్లు ఆమె ఐడీబీఐ బ్యాంకుకు సమాచారం ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 17న అంబిక పేరు మీద ఐదు పాత చెక్కులు (రూ.11 లక్షలు, రూ.13.17 కోట్లు, రూ.27.73 కోట్లు, రూ.7 కోట్లు, రూ.1.79 కోట్లు.. మొత్తం రూ.50.8 కోట్లు) డ్రా చేసేందుకు వచ్చాయని రాధకు బ్యాంకు నుంచి ఈ-మెయిల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన ఆమె ఆ లావాదేవీలను నిలిపివేశారు.ఆ ఖాళీ చెక్కులపై పేర్లు, వివరాలన్నీ తన సోదరుడు అర్జున్ నింపాడని రాధ అనుమానం వ్యక్తం చేశారు. ఫెమా నిబంధనల ఉల్లంఘన కేసులో అర్జున్ భారీ జరిమానా చెల్లించాల్సి ఉందని, ఆ డబ్బు కోసమే ఇద్దరూ కలిసి ఇలా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారితో తనకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని స్పష్టం చేశారు. అలాగే, తన గదిలోని బంగారం, వజ్రాభరణాలు, ఆస్తి పత్రాలను కూడా చూసుకోనివ్వకుండా వారు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి తగిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.



# రొనాల్డినో ఆట చూసి.. స్ఫూర్తి పొంది..!

సాధారణంగా క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడలో రాణిస్తూ.. దేశానికి పతకాల పంట పండిస్తారు. అయితే ఓవైపు పతకాలు కొల్లగొడుతూనే.. మరోవైపు ఔత్సాహిక క్రీడాకారుల్ని తీర్చిదిద్దుతోంది క్వీమ్సీ డిసౌజా. అదీ టెక్‌బాల్ అనే కొత్త క్రీడలో.

సాధారణంగా క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడలో రాణిస్తూ.. దేశానికి పతకాల పంట పండిస్తారు. అయితే ఓవైపు పతకాలు కొల్లగొడుతూనే.. మరోవైపు ఔత్సాహిక క్రీడాకారుల్ని తీర్చిదిద్దుతోంది క్వీమ్సీ డిసౌజా. అదీ టెక్‌బాల్ అనే కొత్త క్రీడలో. విదేశాల్లో పాపులారిటీ ఉన్న ఈ క్రీడ మన దేశంలో ఇప్పుడిప్పుడే విస్తరిస్తోంది. దీనికి మరింత ప్రాచుర్యం తెచ్చేందుకు కృషి చేస్తోన్న క్వీమ్సీ.. ఓ సంస్థను ప్రారంభించి.. ఈ వేదికగా ఔత్సాహిక క్రీడాకారుల్ని తీర్చిదిద్దుతోంది. మరి, ఇంతకీ ఈ ఆట తనకు ఎలా పరిచయమైందో తెలుసుకుందాం రండి..

**ఆటలపై మక్కువతో..!**

ముంబయిలో పుట్టి పెరిగిన క్వీమ్సీకి చిన్నతనం నుంచే ఆటలంటే చాలా ఇష్టం. అదెంతలా అంటే.. క్రీడల్లోనే చదువు కొనసాగించేంతగా!

‘క్రీడలపై మక్కువతో స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో డిగ్రీ పూర్తిచేశా. ఈ సమయంలోనే క్రీడా అధ్యయనాలు, కోచింగ్.. తదితర అంశాల గురించి నేర్చుకున్నా. ‘క్రికెట్ మాస్టర్స్ సంస్థ’లో రీసెర్చ్ ప్రోగ్రామ్ ఇంటర్న్‌గా, ‘ఇంపీరియల్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ’లో స్పోర్ట్స్ రీసెర్చ్ కోఆర్డినేటర్‌గా విలువైన అనుభవం గడించా. ఈ క్రమంలోనే క్రీడా పాఠ్యప్రణాళిక కంటెంట్‌పై పరిశోధనలు చేయడం, స్పోర్ట్స్ వెబ్‌సైట్స్‌కు కొత్త ఐడియాలివ్వడం, వారి సోషల్ మీడియా ఖాతాల కోసం సూచనలు-సలహాలు అందించడం, వివిధ సబ్జెక్టుల కోసం వీడియో కంటెంట్ రూపొందించడం.. వంటి బాధ్యతలు నిర్వర్తించాను..’ అంటోన్న క్వీమ్సీ.. ఓవైపు చదువుకుంటూనే, మరోవైపు ఆటల్లోకీ ప్రవేశించింది. 13 ఏళ్ల వయసులో పరుగుతో తన కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత ఫుట్‌బాల్‌కి మారింది. మహారాష్ట్ర అండర్-19 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటింది.

**ఆ వీడియో చూశాక..!**

అయితే ఫుట్‌బాల్‌లో రాణిస్తున్నప్పుడే.. లిగమెంట్ గాయం కారణంగా కొన్నాళ్ల పాటు ఆటకు దూరమైంది క్వీమ్సీ. ఈ సమయంలోనే టెక్‌బాల్ తనకు పరిచయమైందని చెబుతోంది.

‘ఎక్కడున్నా, ఏం చేస్తున్నా నా మనసంతా ఆటల పైనే ఉంటుంది. గాయం నుంచి కోలుకునే క్రమంలో టీవీలో క్రీడా పోటీలు, సోషల్ మీడియాలో స్పోర్ట్స్ వీడియోలు చూస్తుండేదాన్ని. అలా ఓరోజు బ్రెజిల్ ఫుట్‌బాల్ ప్లేయర్ రొనాల్డినో టెక్‌బాల్ ఆడుతోన్న వీడియో ఒకటి ఇన్‌స్టాగ్రామ్‌లో నా కంట పడింది. చూడగానే ఈ గేమ్‌తో ప్రేమలో పడిపోయా. వేగంగా స్పందిస్తూ, అద్భుతమైన ట్రిక్స్‌తో క్రీడాకారులు ఆడుతుంటే అలాగే చూస్తుండిపోయా. నాకూ ఆడాలనిపించింది. అందుకే ఈ క్రీడను నా కెరీర్‌గా ఎంచుకున్నా..’ అంటోన్న క్వీమ్సీ.. 2022లో ఈ ఆటలోకి ప్రవేశించింది. టేబుల్ టెన్నిస్, ఫుట్‌బాల్ కలిపి ఆడే ఆటే ఈ టెక్‌బాల్. టేబుల్ టెన్నిస్ లాంటి బల్లపై బాల్‌ని కాళ్లతో, తలతో నెడుతూ ఈ ఆట ఆడతారు. ఇందులో మెరుగైన శిక్షణ తీసుకొని స్టార్ ప్లేయర్‌గా ఎదిగింది క్వీమ్సీ. ఇప్పటివరకు జాతీయ స్థాయిలో ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఆమె.. అంతర్జాతీయ స్థాయిలోనూ పలు పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. ఈ ఏడాది రొమేనియాలో జరిగిన ‘టెక్‌బాల్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్’లో మెరుగైన ప్రదర్శన చేసి 9వ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 24వ స్థానంలో కొనసాగుతోంది.


**అదే నా లక్ష్యం!**


తాను టెక్‌బాల్ క్రీడలో ఎదగడమే కాదు.. దేశవ్యాప్తంగా ఈ క్రీడకు ప్రాచుర్యం తీసుకొచ్చే దిశగా కృషి చేస్తోంది క్వీమ్సీ. ఈ క్రమంలోనే ‘టెక్‌బాల్ క్లబ్ ఆఫ్ బెంగళూరు’ అనే సంస్థను స్థాపించి.. ఈ వేదికగా ఔత్సాహిక క్రీడాకారుల్ని ప్రోత్సహిస్తోంది. ఈ ఆటలో వారికి మెలకువలు నేర్పుతోంది. మరోవైపు ‘డెకాథ్లాన్ స్పోర్ట్స్ ఇండియా’లో టెస్ట్ ఇంజినీర్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తోంది.


‘నేను ఈ ఆటలోకొచ్చిన కొత్తలో ఇన్‌స్టాగ్రామ్ వీడియోలు, అంతర్జాతీయ టోర్నమెంట్లకు సంబంధించిన వీడియోలు చూస్తూ ప్రాథమిక మెలకువలు నేర్చుకున్నా. ఈ తరానికి చెందిన ఔత్సాహిక క్రీడాకారులు ఆ ఇబ్బందులు ఎదుర్కోకూడదనే టెక్‌బాల్ క్లబ్‌ని ప్రారంభించా. ఈ క్రీడలో దేశానికి పేరు తేవడమే నా లక్ష్యం..’ అంటోన్న ఈ యువ ప్లేయర్.. ప్రస్తుతం జపాన్‌లో జరుగుతోన్న ఆసియా క్రీడల్లో పోటీపడి నాలుగో స్థానంలో నిలిచింది.



# ఆ ‘స్వీట్ నోట్స్’ ఇప్పటికీ భద్రంగా దాచుకున్నా!








భారతీయ సంప్రదాయ కట్టూ-బొట్టును ఇష్టపడే విదేశీ మహిళలు చాలామందే ఉంటారు. వీళ్లలో కొందరు ప్రముఖులూ ఉన్నారు. ఈ మక్కువతోనే పర్యటనల కోసం ఇక్కడికొచ్చినప్పుడు, లేదంటే ఇక్కడి పండగలు-ప్రత్యేక సందర్భాల్లో భాగమైనప్పుడు దేశీ వస్త్రధారణలో మెరిసిపోతుంటారు.

భారతీయ సంప్రదాయ కట్టూ-బొట్టును ఇష్టపడే విదేశీ మహిళలు చాలామందే ఉంటారు. వీళ్లలో కొందరు ప్రముఖులూ ఉన్నారు. ఈ మక్కువతోనే పర్యటనల కోసం ఇక్కడికొచ్చినప్పుడు, లేదంటే ఇక్కడి పండగలు-ప్రత్యేక సందర్భాల్లో భాగమైనప్పుడు దేశీ వస్త్రధారణలో మెరిసిపోతుంటారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు టిఫానీ ట్రంప్ కూడా ఇందుకు మినహాయింపు కాదు. ఇటీవలే అంబానీ ఇంట జరిగిన గణపతి ఉత్సవాల్లో భాగమైన ఆమె.. ట్రెడిషనల్ లెహెంగాలో ముస్తాబై అందరినీ ఆకట్టుకుంది. ఆ ఫొటోల్ని ఇన్‌స్టాలో పంచుకుంటూ మురిసిపోయింది. ‘ఇండియన్ అటైర్‌లో చాలా అందంగా ఉన్నారం’టూ నెటిజన్లు ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను ప్రశంసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వారసురాలి గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

**పేరు వెనుక కథ!**

డొనాల్డ్ ట్రంప్, ఆయన రెండో భార్య మార్లా మేపుల్స్ గారాలపట్టి టిఫానీ అరియానా ట్రంప్. 1993, అక్టోబర్ 13న పుట్టిన ఆమె.. కాలిఫోర్నియాలో పెరిగింది. 1999లో తన తల్లిదండ్రులు విడిపోయినప్పట్నుంచి తల్లి వద్దే ఉంటోంది. అయితే బాల్యంలో తన తండ్రి ప్రేమ ప్రత్యక్షంగా దక్కకపోయినా.. తనకు పెట్టిన పేరులో అది కనిపిస్తుందంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది.

‘సాధారణంగా పిల్లలకు పేర్లు పెట్టేటప్పుడు తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు.. తమకు నచ్చిన అంశాల్ని స్ఫూర్తిగా తీసుకొని పేరు నిర్ణయిస్తారు. మా నాన్న కూడా నా పేరు అలాగే పెట్టారు. న్యూయార్క్‌లో తనెంతో ఇష్టపడి కట్టించుకున్న ‘ట్రంప్ టవర్’ పక్కనే ప్రముఖ జ్యుయలరీ బ్రాండ్ ‘టిఫానీ అండ్ కో’ స్టోర్ ఉంది. అది నాన్నకు చాలా ఇష్టమైన ఆభరణాల సంస్థ. అందుకే నా పేరు టిఫానీ అని పెట్టారు. అందరు తండ్రుల్లా చిన్న వయసులో నాన్న నన్ను సరదాగా బీచ్‌లకు, స్విమ్మింగ్‌కి తీసుకెళ్లలేదేమో.. కానీ తను నాకెప్పటికీ స్ఫూర్తి ప్రదాతే!’ అంటోందీ ట్రంప్ ముద్దుల కూతురు.

**బ్రైట్ స్టూడెంట్!**

చిన్నతనం నుంచి చదువులో చురుగ్గా రాణించేది టిఫానీ. పెన్సిల్వేనియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. ‘ఐవీ లీగ్ స్కూల్’లో ‘సోషియాలజీ’, ‘అర్బన్ స్టడీస్’లో.. గ్రాడ్యుయేషన్ పట్టాలందుకుంది. ఫ్యాషన్ రంగంపై మక్కువతో ప్రముఖ ఫ్యాషన్ పత్రిక ‘వోగ్’లో ఇంటర్న్‌షిప్ చేసిన ఆమె.. ఓసారి ‘న్యూయార్క్ ఫ్యాషన్ వీక్’లో ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆకట్టుకుంది. ఆపై తన దృష్టిని న్యాయవిద్య వైపు మళ్లించిన టిఫానీ.. వాషింగ్టన్ డీసీలోని ‘జార్జ్‌టౌన్ యూనివర్సిటీ లా సెంటర్’ నుంచి ‘డాక్టర్ ఆఫ్ లా’ పూర్తిచేసింది.

‘చిన్నతనంలో నా ప్రోగ్రెస్ రిపోర్టులు చూసి నాన్న నన్ను మెచ్చుకునే వాడు. వాటిపై ప్రోత్సాహకర మాటలు రాసేవాడు. అవన్నీ నా తీపి గుర్తులుగా దాచుకున్నా. నాన్నను మిస్సవుతున్నాను అనిపించినప్పుడల్లా వాటిని చూసుకొని మురిసిపోయేదాన్ని. ఇప్పటికీ అవి నా దగ్గర భద్రంగా ఉన్నాయి..’ అంటోంది. సంగీతంపై మక్కువతో 17 ఏళ్ల వయసులోనే ‘లైక్ ఎ బర్డ్’ పేరుతో ఓ సింగిల్‌ని విడుదల చేసింది టిఫానీ. అది అనుకున్నంత సక్సెస్ సాధించకపోవడంతో తిరిగి చదువుపై దృష్టి పెట్టింది.

**వెకేషన్‌లో కలుసుకొని..!**

చాలామంది ప్రముఖుల్లాగే టిఫానీదీ ప్రేమ వివాహమే. లెబనీస్-అమెరికన్ వ్యాపారవేత్త మైఖేల్ బౌలోస్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుందామె. 2018లో గ్రీస్ వెకేషన్‌లో భాగంగా వీరిద్దరూ కలుసుకున్నారట. అలా మొదలైన పరిచయం కొన్నాళ్లకు ప్రేమగా మారింది. ఆ మరుసటి ఏడాదే తమ ప్రేమను అధికారికంగా ప్రకటించిన టిఫానీ.. 2021లో తన ఇష్టసఖుడితో నిశ్చితార్థం చేసుకుంది. ఆ తర్వాత ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో వీరిద్దరి వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో వైరల్‌గా మారాయి. ఈ జంట ప్రేమకు గుర్తుగా గతేడాది మేలో కొడుకు పుట్టాడు.

**యానిమల్ లవర్!**


టిఫానీ జంతు ప్రేమికురాలు కూడా. ఈ క్రమంలో మూగజీవాల్ని కొనుక్కోవడం కాకుండా.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న, నిర్లక్ష్యంగా వదిలేసిన పెట్స్‌ని దత్తత తీసుకోవాలని తన చుట్టూ ఉన్న వారిని ప్రోత్సహిస్తోంది. తను స్వయంగా దత్తత తీసుకుని వాటిని కన్నబిడ్డల్లా సాకుతోంది. ‘ఝుఽశీజుఽశీత్‌ంష్ట్రశీజూ’ హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటుంది.

**ఇండియా విత్ లవ్..!**

చాలామంది విదేశీ ప్రముఖుల్లాగే టిఫానీకి కూడా భారత్ అన్నా, ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలన్నా మక్కువ ఎక్కువ. ఈ ఇష్టంతోనే తరచూ ఇండియాను సందర్శిస్తుంటుంది. ఈ క్రమంలో ఇటీవలే అంబానీ ఇంట్లో జరిగిన గణపతి ఉత్సవాలకు అతిథిగా హాజరైంది. అంతేకాదు.. ఈ వేడుకలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడే దుస్తుల్లో మెరిసిపోయింది. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన పిస్తా-పీచ్ పింక్ కలర్ కాంబినేషన్‌తో కూడిన భారీ ఎంబ్రాయిడరీ లెహెంగాను ఎంచుకున్న టిఫానీ.. పోల్కీ ఆభరణాలతో తన లుక్‌ని పూర్తి చేసింది. ఇలా ట్రెడిషనల్ లుక్‌తో అక్కడున్న వారినే కాదు.. నెటిజన్లనూ ఆకట్టుకుంది. ఈ ఫొటోల్ని ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. ‘ఇండియా, విత్ లవ్’ అనే క్యాప్షన్ పెట్టింది. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ప్రస్తుతం వృత్తిరీత్యా న్యాయవాదిగా కొనసాగుతోన్న టిఫానీ.. ఇన్‌స్టాలోనూ చురుగ్గా ఉంటుంది. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంశాల్ని ఎప్పటికప్పుడు పంచుకుంటూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండే ఆమెను.. ఇన్‌స్టాలో 19.6 లక్షల మంది ఫాలో అవుతున్నారు.

# జీవితాన్ని లక్ష్యంతో జత కలుపు




డాక్టర్ గారి గది ప్రశాంతంగా ఉంది. తన భర్త ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ గారు ఏం చెప్తారో అని భార్య మనసులో ఆందోళనగా ఉంది. “మేము చేయగలిగిన అన్ని ప్రయత్నాలు చేసాము. మరో గంట సమయం తప్ప అతనికి ఇంకేం లేదు. తెలిసినవాళ్లు అందరినీ పిలిపించుకోండి” అని డాక్టర్ గారు చెప్పేసారు.

వెంటనే తన భర్త ఉన్న గదిలోకి వెళ్లి బాధలో మౌనంగానే అతన్ని చూస్తూ ఉంది. “అతనికి ఇక సమయం లేదు” అన్న విషయం ఆమె చూపులో అర్థమైన ఆ భర్త ఆలోచనల్లో పడ్డాడు.

“చిన్నప్పుడు పాఠశాలకు వెళ్లి, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని బాగా చదువుకొని ఉండాల్సింది. ఆ సమయంలో స్నేహితులంటూ, సరదాలంటూ తండ్రి చెప్పినా వినకుండా సమయాన్ని వృధా చేశాను. దానివల్ల చదువుపై పట్టు సాధించలేకపోయాను. బాగా చదువుకొని ఉంటే ఒక ఉన్నత స్థాయి ఉద్యోగం సంపాదించగలిగి ఉండేవాణ్ణి. ఇప్పుడు అలాంటి ఉద్యోగం సాధించాలన్నా కూడా చదవాల్సిన నా బాల్యాన్ని మళ్ళీ పొందలేను. నా పిల్లలను ఒక మంచి పాఠశాలలో చదివించడానికి అవసరమైన ఫీజులను కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నాను. రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడితే కానీ ఇల్లు నడవని పరిస్థితి ఏర్పడింది. చదువు వదిలేసి ఏ స్నేహితులంటూ తిరిగానో ఇప్పుడు వారు ఎవరూ కూడా నా కుటుంబాన్ని ఆదుకోవడానికి నా పక్కన లేరు. శ్రద్ధగా చదవాల్సిన సమయంలో సరదాలు అంటూ చదువును పక్కన పెట్టేశాను. ఇప్పుడు సరదాగా కుటుంబంతో గడపాల్సిన సమయంలో ఇల్లు నడపడానికి చెమటోడ్చాల్సి వస్తుంది. నా పిల్లలకు ఒక తండ్రిగా నేను అందించాల్సిన మంచి చదువు, మంచి బట్ట, రక్షణ ఇవన్నీ సరిపడినంతగా అందించలేకపోవడం నా నిర్లక్ష్యమే కదా” అంటూ తనలో తనే బాధపడుతున్నాడు.

“కానీ ఇప్పుడు చేసేది ఏమీ లేదు. ఇంకాసేపట్లో నా ఈ జీవితం ముగిసిపోతుంది కదా ఎలాగూ” అని మౌనంగా తన నిర్లక్ష్యానికి ప్రాయశ్చిత్తంగా తన కోసం ఇన్నాళ్లు పనిచేసిన ఆ గుండెని కన్నీళ్లతో క్షమాపణ కోరుతున్నాడు.

ఇప్పుడు అతడు ఎంత బాధపడినా పోయిన కాలం తిరిగి రాదు, పోయే ప్రాణమూ ఆగదు.

ఈ సందర్భం “జుట్టు మొత్తం రాలిపోయిన తర్వాత దువ్వెన చేతిలోకి తీసుకున్నట్టుగా” ఉంది. అందుకే ఏ సమయంలో ఏ బాధ్యత నెరవేర్చాలో దానిని చక్కగా నిర్వర్తించాలి. ఒక వస్తువు పోతే మళ్ళీ కొనుక్కోగలవేమో కానీ జీవితం పూర్తయిపోతే మళ్లీ తిరిగి తెచ్చుకోలేము. పోయిన కాలాన్ని వెనక్కి తిప్పి, జీవితంలో చేసిన పొరపాట్లను, నిర్లక్ష్యాన్ని మళ్ళీ మార్చి సరి చేయలేము.

కాబట్టి చదువుకునే వయసు నుండే జీవితం పట్ల ఒక ప్రణాళిక ఉండాలి. మన పూర్తి జీవితాన్ని ఒక లక్ష్యానికి జత చేయాలి. ఆ లక్ష్యం కోసం అడుగులు వేస్తూ జీవితాన్ని సార్థకం చేయాలి. దారం తెగిన గాలిపటం ఏ లక్ష్యము లేకుండా ఎగిరినట్టు ఏదో తోచిన పని చేస్తూ సుమారు 60 లేదా 70 సంవత్సరాలు జీవితాన్ని వృధా చేయకూడదు.

“ఒకేలా ఆలోచిస్తూ, ఒకేలా పనిచేస్తూ ఒక 75 సంవత్సరాలు గడిపేసి దానికి “జీవితం” అని పేరు పెట్టుకోవద్దు” అని ప్రముఖ రచయిత రాబిన్ శర్మ గారి వాక్యం ఇక్కడ గుర్తు చేసుకోవాలి. అంటే మన ఆలోచనలో ఎప్పటికప్పుడు మదింపు చేసుకోవాలి, ఏది సరైనది, ఏది తప్పు అనే విచక్షణాత్మక ఆలోచన అలవర్చుకోవాలి.

మన జీవితంలో మనకంటూ ఒక లక్ష్యం ఉండాలి. పాఠశాల దశలో తరగతిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని, పరీక్షల్లో మంచి మార్కులు సాధించి, సంబంధిత జ్ఞానం పట్ల మంచి పట్టు కలిగి ఉండాలి, నచ్చిన ఒక వృత్తిని ఎంచుకొని, దాన్ని సాధించే క్రమంలో నిపుణుల సలహాలతో ఒక ప్రణాళిక రచించాలి. ఎటువంటి నిరాశ నిస్పృహ లకు లోనవ్వకుండా, మన ప్రణాళిక ప్రకారం మనం అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు కష్టపడాలి,

అలా ఒక లక్ష్యం నిర్ధారించుకొని దానికోసం పనిచేయడం అనేది మన జీవితానికి ఒక విలువనిస్తుంది. మనల్ని గమనించే చుట్టూ ఉన్న పదిమందికి స్ఫూర్తినిస్తుంది.

చేసే వృత్తిలో ఒక నైపుణ్యతని ప్రదర్శించాలి. ఆ వృత్తిలో కూడా మరింత నేర్చుకునేందుకు, మరింత ఎదిగేందుకు ఉపయోగపడేలా మన ఆలోచన, ప్రవర్తన ఉండాలి.

చివరిగా ఒక్క మాట:

జీవితం అయిపోయే చివరి దశలో “నేను అలా చేసి ఉండకూడదు, ఇలా చేసి ఉండాల్సింది” అంటూ ఒక నిరాశ మన ఆలోచనలో ఉండకూడదు. “నేను అనుకున్న లక్ష్యం కోసం కష్టపడ్డాను, నేను అనుకున్నట్టుగా ఉండడానికి చేయవలసిన కృషి చేశాను. పదిమందిని నవ్వించగలిగాను, 10 మందికి స్ఫూర్తినివ్వగలిగాను” అంటూ ఒక సంతృప్తితో గుండెల మీద చేయి వేసుకునే క్షణాలు ఉండాలి. దానికోసం మన జీవితం మొదటి నుంచి ఒక ప్రణాళిక ప్రకారం ఒక లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఉండాలి.


M. Jaya Krishna Reddy
M.S. (Counselling and Psychotherapy)
Motivational Speaker
Cell: 9640215541


# ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**కేంద్రం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలి: మంత్రి వాకిటి శ్రీహరిలి**

**ఖేలో ఇండియా ద్వారా తెలంగాణ నిర్వహణ సామర్థ్యాన్ని దేశానికి చాటాలి**

**క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులకు సమగ్ర సౌకర్యాలు కల్పించాలి**

**పోటీల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు ఉండకూడదు**



**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:** రాష్ట్రంలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టాలని రాష్ట్ర క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా తెలంగాణకు మంచి గుర్తింపు తీసుకువచ్చేలా అత్యున్నత ప్రమాణాలతో పోటీల నిర్వహణకు కృషి చేయాలని సూచించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 ఏర్పాట్లపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏ.పీ. జితేందర్ రెడ్డి, క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్+) వైస్ చైర్‌పర్సన్ అండ్ ఎండీ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ తెలంగాణకు లభించిన గౌరవప్రదమైన అవకాశమని అన్నారు. ఈ పోటీల నిర్వహణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అప్పగించడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, ఇతర ప్రతినిధులకు నాణ్యమైన వసతి, రవాణా, భోజనం, భద్రత, వైద్య సేవలు, ఆధునిక క్రీడా వేదికలు, అవసరమైన క్రీడా పరికరాలు వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను కేవలం క్రీడా పోటీలుగా మాత్రమే కాకుండా తెలంగాణ క్రీడా సామర్థ్యాన్ని, నిర్వహణ నైపుణ్యాన్ని దేశానికి చాటిచెప్పే వేదికగా భావించాలని మంత్రి అన్నారు. రాష్ట్ర క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేలా వారికి అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం, సౌకర్యాలు కల్పించాలన్నారు. క్రీడాశాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, వివిధ ప్రభుత్వ శాఖలు, క్రీడా సంఘాలు మరియు ఇతర భాగస్వామ్య సంస్థల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి బాధ్యతను స్పష్టంగా నిర్వచించి, పోటీల నిర్వహణ పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన తొలి ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం అక్టోబర్ మొదటి వారంలో న్యూఢిల్లీ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కమిటీల్లో భాగస్వామ్యం చేసి శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏ.పీ. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసే ఉప కమిటీలలో సంబంధిత క్రీడా సంఘాల ప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్‌పర్సన్ అండ్ ఎండీ డాక్టర్ ఎ. సోనిబాలా దేవి ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణకు సంబంధించి స్పోర్ట్స్ అథారిటీ చేపడుతున్న చర్యలు, వివిధ శాఖలతో సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై సమావేశానికి వివరించారు.

చివరగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను దేశం గుర్తుంచుకునే స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు వచ్చే క్రీడాకారులు, అధికారులు రాష్ట్ర ఆతిథ్యాన్ని, నిర్వహణను మంచి అనుభూతిగా గుర్తుంచుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# రూ.813 కోట్ల పరిహారం తక్షణమే రైతులకు చేరాలి

**భూసేకరణ, పునరావాస చెల్లింపులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**

**ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసేందుకే రూ.6 వేల కోట్లకు సీఎం హామీ**

**భూములిచ్చే రైతుల పట్ల న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలి**

**నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్,** సెప్టెంబర్ 21: భూసేకరణ, పునరావాసం పునర్వ్యవస్థీకరణకు ఇప్పటికే విడుదల చేసిన రూ.813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

నిధులు విడుదలైనప్పటికీ అవి ప్రభుత్వ ఖాతాల్లోనే ఉండిపోవడం, మరోవైపు భూసేకరణ పూర్తికాక సాగునీటి ప్రాజెక్టులు నిలిచిపోవడం ఎంతమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్ నాయుడు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ.3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించగా, ప్రభుత్వం రూ.2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న రూ.813 కోట్లలో రూ.502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ.311 కోట్లు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు.

ఈ పరిస్థితిపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు విడుదలైన తరువాత అవి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు చేరాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని రైతులతో సంప్రదింపులు జరపడంతోపాటు అవార్డుల ప్రక్రియను పూర్తి చేసి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. “ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సిందే. ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి. అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు” అని మంత్రి స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ అనుమతులకు సంబంధించిన అవసరాల కోసం 2026లో రూ.6 వేల కోట్లు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నట్లు తెలిపారు.

**రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి**

భూములు కోల్పోతున్న రైతుల పట్ల అధికారులు న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. అవార్డులు జారీ చేసి, చెల్లింపులకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తరువాతే టోకెన్లు సమర్పించాలని స్పష్టం చేశారు. రైతుల భూములను తీసుకునే విషయంలో ప్రభుత్వం అన్యాయం చేయాలని కోరుకోవడం లేదు. చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత ప్రక్రియకు లోబడి సాధ్యమైనంత వరకు మార్కెట్ ధరలకు దగ్గరగా పరిహారం అందించాలి” అని మంత్రి పేర్కొన్నారు. అవార్డు ప్రకటించిన తరువాత కూడా పరిహారం చెల్లింపులు ఆలస్యమైన కేసుల్లో నిబంధనల ప్రకారం రైతులకు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాల కారణంగా నిలిచిపోయిన భూసేకరణ కేసులన్నింటినీ ప్రత్యేకంగా నమోదు చేసి, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలవారీగా సమస్యలపై సమీక్ష

నల్గొండ, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, హనుమకొండ తదితర జిల్లాల్లో భూసేకరణకు ఎదురవుతున్న సమస్యలను మంత్రి జిల్లాలవారీగా సమీక్షించారు. నల్గొండ జిల్లాలోని చింతపల్లి రిజర్వాయర్, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయసముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో జాప్యంపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయిన తరువాత దాని ప్రయోజనాలు రైతులకు అందాలంటే పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూసేకరణను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. “ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయినా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తికాకపోతే పెట్టిన పెట్టుబడికి ఆశించిన ప్రయోజనం దక్కదు” అని మంత్రి హెచ్చరించారు.

భూసేకరణ ప్రక్రియలో రెండు, మూడు వారాల సమయాన్ని సాధారణ పరిపాలనా జాప్యంగా భావించవద్దని కలెక్టర్లకు సూచించారు. ప్రతి దశకు నిర్దిష్ట గడువు పెట్టుకొని సాధ్యమైనంత తక్కువ సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

అనేక సాగునీటి ప్రాజెక్టుల ప్రధాన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, పంపిణీ కాలువలు, అనుసంధాన పనులు, కొద్దిపాటి భూసేకరణ పెండింగ్‌లో ఉండటంతోనే వాటి ఫలాలు రైతులకు అందడం లేదని మంత్రి తెలిపారు. అందువల్ల భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, చెల్లింపులకు కేసులు పూర్తిగా సిద్ధమైన తరువాతే నిధులను కోరాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఖాతాల్లో నిరుపయోగంగా ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఆర్థిక వనరులను బాధ్యతాయుతంగా వినియోగించాలని ఆదేశించారు.

# ఈనెల చివరిలో సిరిసిల్ల లో బహిరంగ సభ

**భారాస కు గట్టి కౌంటర్ ఇవ్వనున్న సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 21:** తెలంగాణ రాజకీయం మరోసారి తీవ్ర రసవత్తరంగా మారింది. ప్రతిపక్ష భారాసను డిఫెన్స్ లోకి నెట్టేలా అధికార కాంగ్రెస్ పార్టీ సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. గులాబీ పార్టీకి తిరుగులేని కంచుకోటలుగా ఉన్న నియోజకవర్గాలను లక్ష్యంగా చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సమరశంఖం పూరించనున్నారు.. ఇందులో భాగంగా ఈ నెల 30న సిరిసిల్లలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల నల్గొండ జిల్లా నకరేకల్ సభలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. సెప్టెంబర్ ఆఖరులో సిరిసిల్లకు, ఆ తర్వాత అక్టోబర్లో సిద్దిపేటకు వస్తానని బహిరంగ సవాల్ విసిరిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 30న సిరిసిల్ల సభ నిర్వహణకు కాంగ్రెస్ నాయకత్వం ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. భారాస అధినేత కేసీఆర్ చాన్నాళ్లుగా ప్రజాక్షేత్రానికి దూరంగా ఉంటున్న నేపథ్యంలో ఆ పార్టీలో అగ్ర నేతలు కేటీఆర్, హరీష్ రావు లపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల, హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతామని సవాల్ విసురుతున్నారు. ఈ క్రమంలో నకిరేకల్ సభలో సీఎం చాలెంజ్ చేశారు. ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వస్తానని ఆ తర్వాతా సిద్దిపేటపై దండయాత్ర చేస్తామని చాలెంజ్ విసిరారు. రాబోయే ఎన్నికలే టార్గెట్గా వ్యూహ రచన చేస్తున్న సీఎం.. రేవంత్ రెడ్డి ఉన్నంత కాలం భారాస అనే మొక్క తెలంగాణలో మళ్లీ మొలకెత్తదు అంటూ పదునైన మాటలతే రాజకీయాన్ని హీటెక్కిస్తున్నారు.

# జనగణలో కునగనన కావాలి,





**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్ , సెప్టెంబరు 21:** జనగణలో కునగనన కావాలి, ఓబీసీలకు ప్రత్యేక కాలం చేపట్టలని, ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే ఓబీసీలకు కులాల వారీగా జన గనన చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం బిసి పొలిటికల్ ఫ్రింట్ సంయుక్త ఆధ్వర్యంలో గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

హాజరైన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవిలు, బీసీ పొలిటికల్ ఫ్రెండ్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, కన్వీనర్ లు అయిలి వెంకన్న గౌడ్, ఎస్. దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరి శేఖర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



# ఆకట్టుకున్న నృత్య పుష్పాంజలి









**స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సంప్రదాయ నృత్యాల వైభవం**
**భావితరాలకు నృత్య కళలను అందించడమే లక్ష్యం: నాగేంద్ర యాదవ్**

త్రైనెట్ న్యూస్:
స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తి, సంగీతం, నృత్యం మేళవించిన సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో "స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామికి నృత్య పుష్పాంజలి" పేరిట స్వర్ణగిరి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
శ్రీ వెంకటేశ్వర స్వామికి కళారూపంలో భక్తి పుష్పాలను సమర్పించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు నృత్య కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయ నృత్య రీతులు, భక్తిరస ప్రధానమైన ప్రదర్శనలు, లయబద్ధమైన అడుగులు, హావభావాలతో కళాకారులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం మధ్య సాగిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా అలరించాయి.
ఈ సందర్భంగా వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ, భారతీయ సాంప్రదాయ కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ముఖ్యంగా శాస్త్రీయ సంగీతం, నృత్య కళలను ప్రోత్సహించడంతో పాటు వాటి ప్రాముఖ్యతను భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
సంప్రదాయ నృత్య కళలు కనుమరుగుకాకుండా వాటిని పరిరక్షించి, యువతలో ఆసక్తిని పెంపొందించేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని నాగేంద్ర యాదవ్ తెలిపారు. చిన్నారులు, యువ కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు వేదికలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. కళాకారులను ప్రోత్సహించడం ద్వారా భారతీయ సంస్కృతి, కళా వారసత్వాన్ని మరింతగా విస్తరించవచ్చని పేర్కొన్నారు.
ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలుగానే కాకుండా సంగీతం, నృత్యం వంటి సంప్రదాయ కళలకు నిలయాలుగా కూడా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. దేవాలయాల వేదికగా ఇటువంటి నృత్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా కళలకు ఆధ్యాత్మికతను జోడించడంతో పాటు యువతకు సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు.
రానున్న రోజుల్లో వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సాంస్కృతిక, సంగీత, నృత్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నాగేంద్ర యాదవ్ వెల్లడించారు. ప్రతిభావంతులైన కళాకారులకు అవకాశాలు కల్పిస్తూ, నృత్య గురువులకు తగిన గౌరవం అందించేలా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.
కార్యక్రమంలో కళాకారులు ప్రదర్శించిన పలు నృత్యాంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి గీతాలకు అనుగుణంగా సాగిన నృత్య ప్రదర్శనలు, కళాకారుల హావభావాలు, లయబద్ధమైన కదలికలు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నాయి. ప్రతి ప్రదర్శనలోనూ సంప్రదాయం, భక్తి, కళాత్మకత ప్రతిబింబించడంతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.
అనంతరం నృత్య కళలను బోధిస్తూ కళా రంగానికి సేవలందిస్తున్న నృత్య గురువులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. శాలువాలు, జ్ఞాపికలతో వారిని సత్కరించి వారి సేవలను అభినందించారు. కళలను నేర్పే గురువుల కృషి వల్లనే సంప్రదాయ నృత్య రూపాలు తరతరాలకు కొనసాగుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ దివ్య లక్ష్మి పాల్గొని కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. కళాకారులు, నృత్య గురువులు, భక్తులు, కళాభిమానులు పాల్గొనడంతో స్వర్ణగిరి ఆలయ ప్రాంగణం సాంస్కృతిక శోభను సంతరించుకుంది. భక్తి, కళ, సంప్రదాయాల సమ్మేళనంగా నిర్వహించిన "నృత్య పుష్పాంజలి" కార్యక్రమం ప్రేక్షకుల మన్ననలు పొందింది.

హైద్రాబాద్ , త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్
**21.రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లోని వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రివర్యులు, ఎన్ ఎం డి ఏ మాజీ ఉపాధ్యక్షులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి , స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.**








## మహాగణపతిని దర్శించుకున్న శివ నరసింహన్ తంత్రి




ఖైరతాబాద్, త్రైనెట్ న్యూస్ 21: ఖైరతాబాద్ మహాగణపతిని ఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ చైర్మన్, ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్ తంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పండితులు ఆయనకు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా వినాయకుని దర్శించుకోవడం మహాభాగ్యమన్నారు. మహాగణపతి ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు.

## తెల్ల ముత్యాలు, వట్టివేరు, కురువేరుతో వైభవంగా స్నపన తిరుమంజనం

**దివ్య మాలల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారి అభిషేకం**
**వేదమంత్ర ఘోషల నడుమ రంగనాయకుల మండపంలో ఆధ్యాత్మిక శోభ**





తిరుమల, త్రినెట్ న్యూస్,
సెప్టెంబర్ 21:
తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి సోమవారం స్నపన తిరుమంజనం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. తెల్ల ముత్యాలు, వట్టివేరు, కురువేరు, డ్రై ఫ్రూట్స్, గాజులు, వక్క ఆకులు తదితరాలతో రూపొందించిన విశేష మాలల మధ్య స్వామి, అమ్మవార్లు దివ్య అలంకారంలో భక్తులను అనుగ్రహించారు.
తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు అర్చకస్వాములు వేదమంత్రోచ్ఛారణల నడుమ వైఖానస ఆగమోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి రంగురంగుల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

పంచామృతాలతో పవిత్ర అభిషేకం

ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు పాలు, పెరుగు, కొబ్బరినీళ్లు, తేనె, పసుపు, గంధంతో విశేష అభిషేకం చేశారు. శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో శాస్త్రోక్తంగా స్నపనం నిర్వహించారు.

వేద ఘోషతో మార్మోగిన రంగనాయకుల మండపం

స్నపన తిరుమంజనం సందర్భంగా టీటీడీ వేద పారాయణదారులు ఉపనిషత్ మంత్రాలు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం తదితర పంచసూక్తాలను భక్తిభావంతో పారాయణం చేశారు. అభిషేకానంతరం తిరుమల పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్లు వివిధ దివ్య పాశురాలను పఠించారు.

సుగంధ పరిమళాల మధ్య దివ్య అలంకారం

ఈ వేడుకలో భాగంగా తెల్ల ముత్యాలు, వట్టివేరు, కురువేరు, డ్రై ఫ్రూట్స్, గాజులు, వక్క ఆకులు, పసుపు రేకులు, రోజాలు, బటన్ చామంతి మాలలతో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. సుగంధ పరిమళాలు, పుష్పాల సౌరభం, వేదఘోషలు, భక్తిభావంతో రంగనాయకుల మండపం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136